చందా వివరములు
ఆంధ్ర పత్రిక
(అతిశయపు పంచికతో సహా)

	రూ.	అ.	పై
సంవత్సర చందా ...	26	0	0
అర్ధ సంవత్సర చందా ...	13	8	0
మూడు నెలల చందా ...	6	12	0
నెల చందా	2	4	0

విడిప్రతి ఆదివారం 2 అణాలు,
ఇతర దినములు 1 అణా.
మేనేజరు, ఆంధ్ర పత్రిక, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

For IV, V & VI Forms (Madras & Andhra)
THE LIFCO GUIDE TO
Applied English Grammar & Composition
with many Examples & Exercises
224 Pages Rs. 2-0, By Post Rs. 2-13.
The Little Flower Co, Madras 17 or M. Damodaram & Co, Appan Bldgs, Madras-1 or Higginbothams Ltd, Madras-2 or their Rly Stalls or H. O. & Branches of Venkatrama & Co

319416

THE ANDHRA PATRIKA - MADRAS. సంపుటం 43. సంచిక 240 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సోమవారం 3-12-1956 Reg. No.M. 1118 4 పేజీలు 1 అణా

దురాక్రమణదార్లకు 'క్రిస్టమస్' గడువు!

ఈ జిప్సులో బ్రిటన్ ఫ్రాన్సుల తీష్ణ తంతు

లండన్, డిశంబరు 1: తూర్పు భూభాగంనుండి బ్రిటన్ ఫ్రాన్సు ప్రభుత్వాలు తమ సైన్యాలను క్రిస్టమస్‌నాటికి పూర్తిగా ఉపసంహరిస్తాయని తెలుస్తోంది. బ్రిటిష్ ప్రభుత్వంతో ఫ్రెంచి విదేశాంగమంత్రి శ్రీ పినో జరిపిన సంప్రదింపులలో ఉభయులూ ఇందుకు అంగీకరించినట్లు తెలిసింది.

ఐరోపాదేశాలకు నూతన పరిస్థితులు అమెరికా అంగీకరించిందంటే, బ్రిటన్ ఫ్రాన్సు సైన్యాలత్వరలో పే పైదేశాలకు రావాలికి అంగీకారం బుదరిందని అనుకుంటున్నారు.

ఈ సైనికుల ఉపసంహరణపై బ్రిటిష్ ప్రభుత్వంతో శ్రీ పినో చర్చలు జరిపారు. నిన్న రాత్రి 8 గంటలపాటు సమావేశం జరిగింది. పోయినవారం పార్లమెంటులో విదేశాంగమంత్రి శ్రీ లాయిడ్ చేసిన ప్రసంగాన్ని పరిశీలించడానికి బ్రిటిష్ మంత్రివర్గ సమావేశాన్ని శ్రీ బట్లర్ ఏర్పాటుచేశారు.

ఉభయదేశాల మంత్రులు తీసికొన్న నిర్ణయాలను సమితి కార్యదర్శి శ్రీ హామర్ షెల్డ్‌కు తెలియజేశారు పర్షియాలో పటిష్ఠపమితి దళాన్ని పెంచాల్సే విషయంలోను, సూయజ్ కాలువ మరమ్మతులలో సమితి విధానం పైనా వీరు హామర్ షెల్డ్ నుండి హామీ కోరారని తెలుస్తోంది.

తూర్పు భూభాగంనుండి అంచెలవారీగా సైన్యాన్ని ఉపసంహరిస్తూ, క్రిస్టమస్ నాటికి పూర్తిగా ఉపసంహరించడానికి బ్రిటన్ ఫ్రాన్సు ప్రభుత్వాలు అంగీకరించినట్లు తెలుస్తోంది.

అమెరికా చేసే నూతన పరిస్థితి విషయమై కూడా బ్రిటిష్ మంత్రివర్గం చర్చించింది. అమెరికా సహాయానికి అధికారులు సంతోషం వెలిబుచ్చారు. కాని ఈ నూతన రాజకీయానికి ఇంకా కొంతకాలం పడుతుందని విద్యుత్ శాఖామంత్రి హెచ్చరించారు.

తూర్పునుండి వైదొలగితే పార్టీ పక్ష్యత్వాలకు విడాపరిస్తామన్న కన్సర్వేటివ్ సభ్యుల కెదురింపు సూచనకూ మంత్రివర్గం చర్చించింది. సూయజ్ నుండి కదలడానికి వీలులేదని శేషంలో వీరు ప్రచారం చేస్తున్నారేకాని తీరా పార్లమెంటులో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటుచేస్తారనిగాని, తటస్థంగా ఉంటారనిగాని ఎవ్వరూ అనుకోవడంలేదు. వీరంతా ప్రభుత్వ నిర్ణయానికి అనుకూలంగానే ఓటుచేస్తారని తెలుస్తున్నారు.

కన్సర్వేటివ్ సభ్యులు వారంరోజు ప్రభుత్వంపై అభిశంసన తీర్మానాన్ని కార్మికపక్షం ప్రతిపాదిస్తోంది. ఈ సమయంలో కన్సర్వేటివ్ సభ్యుల అభిప్రాయాలు లేమిటో స్పష్టమైపోతాయి. ప్రస్తుతం తెరదించే వారికిది అగ్నిపరీక్షలాంటిది.

అమెరికాకు బ్రిటిష్ ఫ్రాన్సుల వాగ్దానం

తమ సైన్యాలను సూయజ్ ప్రాంతం నుంచి శీఘ్రకాలంలో ఉపసంహరిస్తామని బ్రిటన్ ఫ్రాన్సులు అమెరికాకు మాట ఇచ్చాయని సంగతి సందర్భాలు తెలిసినవారు చెప్పుతున్నారు. అందువల్లనే నూతన పరిస్థితిపై అమెరికా అంగీకరించిందట. అమెరికా ప్రకటన బ్రిటిష్ ఫ్రాన్సులతో స్నేహం అభివృద్ధి చేసికోవడానికి సూచన అని భావిస్తున్నారు తూర్పునుండి వైదొలగుతామని పార్లమెంటులో శ్రీ లాయిడ్ ప్రకటన చేసినదగ్గర నూతన పరిస్థితికు అంగీకరించి రావని క్రిందటి సోమవారం వరకూ బిసెనెహోవర్ అనుకొన్నారు. కాని ఈ ప్రకటన వెలువడకుండానే, నూతన పరిస్థితి చేపట్టడం ఈ రోజులలో మైత్రికి సూచన అని భావిస్తున్నారు. మరో విషయం ఏమంటే అమెరికా ప్రకటన బ్రిటిష్ ఫ్రాన్సు అనూహ్యాన్ని కొపాడిందని అనుకుంటున్నారు ఈ సైన్యాలు

(3 వ పేజీ కాలం 7 చూడుడు)

పానీనగరం వద్దనే వీలు

వంశధారా రిజర్వాయరు

శ్రీకాకుళం, డిసెంబరు 1. వంశధారా నదిపై ఒరిస్సాలోని పానీనగరం వద్ద రిజర్వాయరు నిర్మించడమే ఎక్కువ వీలుగా ఉన్నట్లు తెలుస్తుంది. గొట్టాబద్ధ రిజర్వాయరు కడితే 80 వేల ఎకరాల మూగాడి మునిగిపోయే ప్రమాదం వుంది. పానీ నగరం వద్ద కడితే అటువంటి ప్రమాదం ఉండదు కాకపోతే కొంచెం గ్రామాలలోని 200 మందికి ఇబ్బంది అవుతుంది. గొట్టాబద్ధ రిజర్వాయరుకడితే లక్షమంది ప్రజలకు ఇబ్బంది వస్తుంది.

వంశధారా నదికి కుడ్యంగా పానీ నగరానికి చేరువలో శివాలయం ఉన్నది గనుక ఈ ప్రాజెక్టుకు శివపాద సాగరం అని పేరు పెడితే బాగుంటుందని కొందరు అంటున్నారు.

ఏమయినా పానీ నగరం వద్ద వంశధారా ప్రాజెక్టు నిర్మాణం విషయమై ఇంజనీరు కేంద్ర ప్రభుత్వానికి వ్రాస్తారని తెలిసింది

డా॥ కె. ఎల్. రావు పరిశీలన

వంశధారా ప్రాజెక్టు నిర్మాణం సందర్భంలో శ్రీకాకుళంజిల్లాలోని గొట్టాబద్ధ స్థలాన్నీ, ఒరిస్సా రాష్ట్రంలోని పానీ నగరంవద్ద స్థలాన్ని కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం అధ్యక్షుడు డాక్టరు కె. ఎల్. రావు బాయకత్వాన కొందరు ఇంజనీరు నిన్న పరిశీలించారు. ఈ ఇంజనీర్లను కేంద్ర ప్రభుత్వం పంపించింది. నివేదికను వీరు ప్రభుత్వానికి వచ్చేనెల మొదటి వారంలో సమర్పిస్తారు.

జాతీయాభివృద్ధి సంఘ సమావేశం

దిల్లీ, డిశంబరు 1: ఈ నెల 8, 9 తేదీలలో జరిగే జాతీయాభివృద్ధి సంఘ సమావేశంలో ద్వితీయ ప్రణాళికను అమలుచేయడంలో జరిగిన పురోగతి సమీక్షించి, ఆ సంవత్సరానికి తీరాల్సిన పథకాలను ఖరారుచేస్తారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య పాల్గొంటారు. ఈ సమావేశానికి ప్రధాని శ్రీ నెహ్రూ అధ్యక్షత వహిస్తారు. ఈ సమావేశంలో ఆంధ్ర ప్రదేశ్ ప్రణాళిక ఖరారు కావచ్చు.

జంగిలీలకోసం అన్వేషణ

సొమ్ము కైంకర్యం

కొత్తగూడెం, డిసెంబరు 1: అటవీ సంపదశాఖ తాలూకు రు 25823 కాజేసిన వ్యక్తికోసం పోలీసులు గాలిస్తున్నారు.

1956 వ సంవత్సరానికి కలప, వెదురు "హుక్"ల వేలం నిర్వహణం నిన్న ఇక్కడ జరిగింది. రాష్ట్రమంతటి నుంచీ చాలామంది వేలంలో పాల్గొన్నారు. ధరావత్తు సొమ్ము రు 1 లక్ష 91 వేలు వసూలయింది. అశ్వారావుపేట అటవీశాఖ ఉద్యోగి శ్రీ మోహన్‌లాల్ ఈ డబ్బును బేబు రుసుములలో కట్టుకుని తన బసకు తీసుకు వెళ్ళాడట తెల్లవారి లేచి చూసుకుంటే డబ్బు కనిపించలేదని పోలీసులు చెబుతున్నారు. బసలో 40 మంది వాచ్మెన్లలను ఎవరూ చేశారు. స్వ. వి.

హైదరాబాదు బెజవాడల మధ్య బియ్యంపై ఒకేసారి పన్ను

ఉభయప్రాంతాల అమ్మకంపన్నులసమన్వయ కృషి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 2 ఆంధ్ర తెలంగాణా ప్రాంతాలలో ఒకేసారి అమ్మకంపన్ను చెల్లించవలసిన వస్తువులకు ఇక ముందు ఈ రెండు ప్రాంతాలలో ఏదో ఒకచోట అమ్మకంపన్ను చెల్లిస్తే చాలు. రెండవచోట అమ్మకంపన్ను చెల్లించవలసరం లేదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ రెండు ప్రాంతాలలోనూ అనేకసార్లు అమ్మకంపన్ను చెల్లించవలసిన వస్తువులూ, ఒక ప్రాంతంలో అనేకసార్లూ, మరొకప్రాంతంలో ఒకసారి అమ్మకంపన్ను చెల్లించవలసిన వస్తువులూ ఈ మినహాయింపు సౌకర్యంవర్తించదు. ఇది శాశ్వతమైన ఏర్పాటు.

సవరణకు ముందటి రోజుకి పూర్వం హైదరాబాదు రాష్ట్రంలో అప్పటి ప్రభుత్వ బట్టాలప్రకారం, పన్నులు విధించేపద్ధతి ఉండేది. మరాట్వాడా, కర్నాటక ప్రాంతాలకు సంబంధించినవి ఇక్కడికి తెప్పించిన వస్తువులలో సవరణకు ముందటి రోజుకి పూర్వమే వాటిని ఇక్కడికి చేర్చిఉంటే— వాటిపై ఒక పన్నుమాత్రమే విధిస్తారు.

అట్లాగే ఆ ప్రాంతాలకు పంపించేందుకని సవరణకు ముందటిరోజుకి తరలవాతకోసే వస్తువులకు రెండు పన్నులూ చెల్లించాలి. ప్రముఖ హైదరాబాదు రాష్ట్రంలో పన్ను చెల్లించిన వస్తువులకు ఇప్పుడు పన్ను వెయ్యకుండా దూడటమే ఈ ఏర్పాటు ముఖ్యోద్దేశం. ఈ తీర్మానాలతో ఇంగుకు సంబంధించిన సవరణాత్రం ఈ డిసెంబరు 31 వరకూ అమలులో ఉంటాయి.

ఉభయ ప్రాంతాలలోని అమ్మకంపన్ను చట్టాలనూ ధాన్యాలపన్ను చట్టాలను సమన్వయం చేసేపనికి ప్రత్యేక సిబ్బందిని ప్రభుత్వం నియమించనుంది.

ఇప్పటికు ఇచ్చిన మినహాయింపు సౌకర్యం ఆహారధాన్యాలకు ముఖ్యంగా హైదరాబాదు, బెజవాడల మధ్య రాణా అయ్యే ఆహారధాన్యాలకు వర్తిస్తుంది. ఆహారధాన్యాలపై ఒకేసారి అమ్మకంపన్ను విధిస్తారని పాఠకులకు తెలిసినదే. ఇప్పటి ఈ కొత్త ఉత్తర్వుల ప్రకారం హైదరాబాదు, బెజవాడలలో ఎక్కడ ఒకచోట ఆహారధాన్యాలకు అమ్మకంపన్ను చెల్లిస్తే రెండవచోట మళ్ళీ చెల్లించవలసిన అవసరం ఉండదు.

పారిశ్రామిక తీర్పులు మార్చాలని దరఖాస్తు

బొంబాయి, డిశం 1: ప్రస్తుత పారిశ్రామిక తీర్పులను అధిక జీతాలకు అవకాశం కలిగే రీతిని మార్చాలని పారిశ్రామిక న్యాయస్థానాన్ని బొంబాయి రాష్ట్ర పారిశ్రామిక మజ్దూర్ సంఘం త్వరలోనే అభ్యర్థిస్తుంది.

దేశవ్యాప్తంగా అధికజీతాల ఏర్పాటుకు అవకాశం కలిగించాలని భారతీయ కార్మిక సంఘం చేసిన తీర్మానానికి అనుగుణంగా పై రీతిని దరఖాస్తు చేస్తున్నారు. ఇదే రీతిని తక్కిన రాష్ట్రాలలోని శాఖలు కూడా పారిశ్రామిక న్యాయస్థానాలముందు అభ్యర్థిస్తాయి.

లంకలపై శిస్తు

వరదదెబ్బతింటే సగం

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెం 2: లంక భూములకు పూర్తి శిస్తు వసూలు చేయకుండా, వరదకు కొట్టుకుపోయిన లంకలో మళ్ళీ ఏర్పడేవరకూ సగం శిస్తు మాత్రమే వసూలు చెయ్యాలని ప్రభుత్వం నిర్ణయించింది.

ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం వరదకు కొట్టుకుపోయిన లంకలు మళ్ళీ ఏర్పడేవరకూ కూడా రైతులు పూర్తిశిస్తు చెల్లించాలి. ఇందువల్ల రైతులకు చాలా కష్టంగా వుంటూ వచ్చింది. ఇప్పటి కొత్త నిబంధనల ప్రకారం వరదకు కొట్టుకు పోయిన లంకలు మళ్ళీ ఏర్పడేవరకూ లేదా కౌలును రైతు వసూలుకు సేవరకూ సగం శిస్తు చెల్లిస్తే సరిపోతుంది.

మణుగు బెల్లం ధర రు 16

కిందటి ఏడాదికంటే

హైదరాబాదు, డిసెం 1: కిందటి సంవత్సరం నవంబరులోకంటే ఈయేడు రాష్ట్రమంతటా బెల్లం ధర చాలా పెరిగింది.

చిత్తూరుజిల్లాలో మణుగు బెల్లం రు 16 అమ్ముడుతున్నారు. అయితే విజయనగరంలో మాత్రం మణుగు బెల్లం రు 18-11-0 అమ్ముడుతున్నది. రాజమండ్రిలో మణుగు రు 12-8-0 అమ్ముడుతున్నది. రాష్ట్రంలో ఇప్పటికంటే తిప్పుడు ధర చెల్లానికి మరీ కడిలేగు. అయితే రాజమండ్రిలో కిందటి సంవత్సరం ఈ రోజులలోకంటే ఇది మాటికి రు 26 ఎక్కువ

పాక్ చేతగానితనం

అమెరికా ఆక్షేపణ

కరాచీ, డిశంబర్ 1 పాకిస్తాన్ సత్వర ఆర్థికాభివృద్ధిని కాంక్షించి అమెరికా పంపిన యంత్రాలు, తదితర పరికరాలను కరాచీనుంచి కదల్పలేనందుకు అమెరికా ప్రభుత్వం, పాకిస్తానుకు తీవ్ర ఆక్షేపణ తెలియజేసింది. దీనికి బాధ్యులైన పాకిస్తాన్ అధికారుల చేతగానితనాన్ని అమెరికా నిశితంగా విమర్శించింది.

పాకిస్తాన్ సహాయ కార్యక్రమం కింద అమెరికా పంపిన యీ యంత్రాలు, పరికరాలు వగైరా, గత ఫిబ్రవరిలో కరాచీ చేరుకున్నాయి ఇవి 400 ఓడల్లో వచ్చాయి.

ఉపాధ్యక్ష పదవికి హట్టా రాజీనామా

ప్రధానిజయ్యే అవకాశం

జకార్తా, డిశంబర్ 2; ఇండోనేషియా ఉపాధ్యక్షుడు డాక్టర్ మహమ్మద్ హట్టా శుక్రవారం రాత్రి తన పదవికి రాజీనామా ఇచ్చారు ఈదేశాధ్యక్షుడు శ్రీ సుకర్నోతో కలిసి దేశంలో విప్లవం లేవదీసి, డాక్టర్ హట్టా ఇండోనేషియాకు స్వాతంత్ర్యం సాధించారు.

మంత్రివర్గంలో విభేదాలు, దేశం అంతటా సైనిక కల్లోలం వ్యాపించిన సమయంలో శ్రీ హట్టా ఉపాధ్యక్షపదవికి రాజీనామా ఇచ్చారు.

శ్రీ హట్టా నాయకత్వంలో నూతన మంత్రివర్గం ఏర్పాటుకావాలని అనేకమంది పార్టీనాయకులు కోరుతున్నారు. రాజకీయ నాయకులు, మంత్రులు, అధ్యక్షుడు సుకర్నోతో జరిపిన సంప్రదింపుల అనంతరం శ్రీ హట్టా రాజీనామా ఇచ్చారు.

ముఖ్యమైన కొన్ని విషయాలలో ప్రభుత్వం తీరుతో సంప్రదించడంలేదనీ, అందువల్ల రాజీనామా ఇవ్వదలిచానని ఆయనను కలిసికొన్న ప్రత్యేక పార్లమెంటరీ కార్యదర్శులకు శ్రీ హట్టా తెలిపారని రెండుపత్రికలు వ్రాశాయి కొన్ని ముఖ్యమైన విషయాలలో ఆయన నిచ్చే సలహాలను, సూచనలను ప్రభుత్వం ఎంతమాత్రం ఖాతరు చేయడం లేదని కూడా ఈపత్రికలు వ్రాశాయి

ఇండోనేషియాకు స్వాతంత్ర్యం రావడంవల్ల దేశంలో రాజకీయ, ఆర్థిక కల్లోలాలు కలిగాయనీ, లంచగొండితనం, అవినీతి అధికం అయ్యాయనీ క్రిందటి వారం శ్రీ హట్టా అన్నారు.

శ్రీలంకలో బ్రిటన్ సైనిక స్థావరాలు

లండన్‌లో బండారనాయకే సంప్రదింపులు

లండన్, డిశంబరు 1: శ్రీలంకలోని బ్రిటన్ సైనిక స్థావరాలపై బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చించడానికి సింహళ ప్రధాని శ్రీ బండారనాయకే న్యూయార్క్ నుంచి ఇక్కడకు వచ్చారు. ఇక్కడ ఈయన బుధవారం వరకూ ఉంటారు. కొలంబోకు బయలుదేరతారు. త్రోవలో కైరోలో బహుశా జానర్‌ను కలిసికోవచ్చు.

క్రిందటి గురువారంనాడు సింహళ, బ్రిటిష్ ఉద్యోగులమధ్య సైనిక స్థావరాల విషయమై చర్చలు ప్రారంభమయ్యాయి.

కాంగ్రెసు కార్యదర్శి రాజ్యసభకు ఎన్నిక

షిల్లాంగ్, డిశంబరు 1: కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సుహేంద్ర మోహన్ చాందరి బాటీలేకుండా రాజ్యసభకు ఎన్నికయ్యారు. అస్సాం రాష్ట్రానికి అదనంగా కేటాయించిన మరొక సీటానికి జరిగిన ఉప ఎన్నికలో ఈయన ఎన్నికయ్యారు.

యంత్ర పరికర ఫ్యాక్టరీ

హైదరాబాదులో నిర్మాణం

అహమ్మదాబాదు, డిశంబరు 2. లోహ అభివృద్ధికి సంబంధించిన పథకాన్ని అమలు పరచడంలో ఇందు కవసరమైన యంత్ర పరికరాలను తయారు చేసే ఒక పెద్ద ఫ్యాక్టరీని హైదరాబాదులో నెలకొల్పుతారని భారత పరిశ్రమల శాఖా మంత్రి శ్రీ యం. సి. తెలిపారు.

ఇలాంటి భారీ పరిశ్రమల మన వ్యాపార రంగంలో నెలకొల్పలేదనీ, ఇంగుకు ప్రభుత్వం పూనుకొనకపోతే ఈ పరికరాలకు ఇతర దేశాలపై ఆధారపడవలసి ఉంటుందనీ ఆయన అన్నారు సోషలిస్టు సమాజ వ్యవస్థను నెలకొల్పాలని ప్రభుత్వం కోరుతోందనీ, ఇందువల్ల సంపద, అధికారాలు కొద్దిమంది చేతిలో కాకుండా ప్రభుత్వం చూడవలసి ఉన్నదనీ మరీ ఆయన అన్నారు. అందువల్ల జాతీయ సంపదను వివిధ భాగాలవారి అభివృద్ధికి వినియోగించాలనీ, అన్ని ప్రాంతాలలోనూ పరిశ్రమలని నెలకొల్పాలనీ అన్నారు ఇందువల్ల ఒక ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేయడం గాని, ఒక పరిశ్రమను అభివృద్ధి అధిక వ్యయవిధిగాని ఉండనవసరం లేదు

వ్యాపారస్తులు ఇంకా అనేక పరిశ్రమలను నెలకొల్పడానికి అవకాశం ఉన్నదనీ, దేశసేవను ప్రధాన లక్ష్యంగా భావిస్తే తమ పెట్టుబడులను ఇంకా అనేక పరిశ్రమలను నెలకొల్పడానికి ఉపయోగించవచ్చునని శ్రీ మజ్ అన్నారు.

ఫిలిప్పైన్స్ ఎన్నిక

రష్యా విధానంపై సమాలోచనలు

న్యూయార్క్, డిశంబరు 1; భద్రతామండలికి ఫిలిప్పైన్స్ ప్రతినిధి ఎన్నిక కావడానికి రష్యా ప్రయత్నంపై దక్షిణ అమెరికా రాజ్యాలకు చెందిన 18 దేశాల ప్రతినిధులు సమాలోచన జరిపారు. ఈ సంవత్సరం అక్టోబరు భద్రతామండలి సభ్యత్వానికి రాజీనామా చేయవలసిఉంది. ఈ స్థానాన్ని ఫిలిప్పైన్స్ ప్రతినిధి ఆక్రమించాలి. క్రిందటిసారి జరిగిన ఎన్నికలో ఏ దేశానికి అవసరమైన ఓట్లు రాకపోవడంతో ఈ రీతిని ఏర్పాటుచేశారు కాని ఫిలిప్పైన్స్‌కు బదులు వేరొక్కదేశాన్ని ఎన్నిక చేయాలని రష్యా ప్రయత్నిస్తోంది.

నెహ్రూతో కూపర్ చర్చలు

ఢిల్లీ, డిశంబరు 1: ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూతో అమెరికా అధ్యక్షుని సందేశం తెచ్చిన శ్రీ షెర్మన్ కూపర్ సంప్రదించారు. కూపర్ దంపతులకు శ్రీ నెహ్రూ విందు చేశారు.

కాదార్ పాలనకు ఖాతర్ లేదు

చేసిన తప్పులు చేయరాదు

అనికమ్యూనిస్టు హెచ్చరిక

వియన్నా, డిశంబరు 1: హంగరీలో కొత్తగా ఏర్పాటైన కాదార్ ప్రభుత్వాన్ని చాలామంది ప్రజలు ఖాతరు చేయుటం లేదనీ ప్రాతికూల్యాన్ని గూడా ప్రదర్శిస్తున్నారనీ కమ్యూనిస్టు వార్తాపత్రిక 'నెప్ స్జబదాగ్' అంగీకరించింది. ప్రజలు సమైక్యంగా ఉండాలని యీ పత్రిక విజ్ఞప్తి చేసింది.

బుడాపెస్టు రేడియో యీ సమాచారాన్ని ప్రసారంచేస్తూ, స్జాబదాగ్ సంపాదకీయాన్ని యీ విధంగా ప్రకటించింది. "హంగరీ సోషలిస్టు కార్మిక పక్షం (కమ్యూనిస్టు) పాత తప్పులను పునరావృత్తం కానీయదని ప్రజల్లో విశ్వాసం కలగాలి.

"ప్రభుత్వ వాగ్దానాలను చాలకుండి ప్రజలు సమ్ముకపోవటాన్ని కాదనకూడదు. వీరు ప్రభుత్వంపట్ల అలక్ష్యభావాన్ని వ్యక్తంచేస్తూ ఎదురు తిరుగుతున్నారని గూడా మనం ఒప్పుకొని తీరాలి."

హంగరీలో ఘోరకలి

హంగరీ యిప్పుడు ఎదుర్కొంటున్న తీవ్రపరిస్థితిని వర్ణిస్తూ యీ పత్రిక సంపాదకీయంలో యీవిధంగా వ్రాసింది: "ఆస్పత్రులు, గృహాలు, పాఠశాలలలో ఉచ్చస్థాయి సౌకర్యాలు ఏర్పాటు చేసే అవకాశం కనిపించనందున చాలమంది ప్రజలు చలికి విలవిలలాడిపోతున్నారు. ద్రవ్యోల్బణ ప్రమాదం దేశాన్ని ఊపేస్తున్నది. దేశంలో ఏర్పాట్లు అంతేమాత్రంగా ఉన్నకారణంచేత, బయటి దేశాలనుంచి పశ్చిమ వాణిజ్య పదార్థాలు, తదితర వస్తువులు సరిహద్దులవద్ద గుట్టలు గుట్టలుగా పడిఉంటున్నాయి. ట్రాము ఒడ్డు పరిశ్రమ పనిచేయకపోవటంవల్ల కార్మికులు మైళ్ళకొలది నడిచిపోవలసి వస్తున్నది. తగినంత బొగ్గు లభించకపోవటంచేత ఫ్యాక్టరీలు గూడా పడుతున్నాయి

కమ్యూనిస్టులు త్యాగంచెయ్యాలి

"కమ్యూనిస్టులు యీ సమయంలో స్వార్థాన్ని త్యజించి ఒక సమున్నత ఆదర్శాన్ని నెలకొల్పాలి మన పోరాటాలను తొలగద్రోసి ద్రవ్యోల్బణాన్ని అరికట్టటం ద్వారా, ప్రజలను ఆదుకోవాలి."

శరణార్థులు తిరిగి వస్తున్నారట

ఆస్ట్రియాలో యిప్పుడు తలదాచుకుంటున్న వేలకొలది శరణార్థులు తమ స్వస్థానాలకు రావాలని వాంఛిస్తున్నారని బుడాపెస్టు రేడియో ప్రకటించింది

గత కొద్దిరోజుల్లో వీరు సంఖ్యలు 2 వ పేజీ 6వ కాలం చూడుడు

సభాపతి ఎన్నిక సమస్య

దొర, రావు పోటీ

—సమాలోచనలు

హైదరాబాదు, డిశం 2: ఇవ్వాళ రాత్రిలోపల ఒకరు విరమించుకొంటే విరమించుకోవచ్చునేమో గాని, ఇప్పటికి ఆంధ్రప్రదేశ్ శాసనసభా సభాపతి పదవికి శ్రీ కొక్కిలం లక్ష్మీనరసింహం దొర, శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ముఖ్య పోటీ తప్పివచ్చే భావించవచ్చును.

కాంగ్రెసుపక్ష నాయకుని ఆకేరం ఎవరి అభ్యర్థిత్వానికి అనుకూలంగా ఉంటుందో తెలియదు.

కాళేశ్వరరావుగారు పార్టీలో పెద్ద గాబట్టి వారిని ఎన్నుకోవడం ఉచితమని కొందరు భావిస్తున్నారు.

శ్రీ లక్ష్మీనరసింహందొర ఇవ్వాళ ముఖ్యులందరినీ చూసి మాట్లాడారు.

ఉన్న వారిద్దరి మధ్య పోటీ తప్పుతుందని కొందరి భావన

నాయకుని ఎన్నికలోలాగానే పోటీ విధిజన జరగవచ్చును.

పోటీ చేస్తాను

కాళేశ్వరరావు ప్రకటన

హైదరాబాదు, డిసెం 1: ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి ఎన్నికలో పోటీ చేస్తానని శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు ప్రకటించారు. శాసనసభా కాంగ్రెసుపార్టీ అభ్యర్థి నిర్ణయం రేపు సాయంకాలం జరుగుతుంది ఎన్నిక ఈనెల 6 వ తేదీ జరుగుతుంది.

త్వరపడుడు! గొప్ప అదృష్టం!!

ప్రతినెల రు. 100 బహుమతి

నెల 1.కి రు. 10 మెంబర్లు 300

కట్టవలసిన వాయిదాలు 30

ప్రతి గ్రామంలో ఏజెంట్లు కావలయును.

కొత్తి మెంబర్లు కాకవున్నవి మెంబర్లుగా చేరువారు యీ దిగువ యత్రమును రు. 10/- పెంటనే మనియార్డరుద్వారా పంపించిన మెంబర్లుగా చేర్చుకొనబడును గవర్నమెంటు బాండులు, బ్యాంకు షేర్లు, ఇతర కంపెనీ షేర్లున్నూ కొనబడును ఏజంట్లుగా పనిచేయువారున్నూ, పూర్తి వివరములు కావలసిన వారున్నూ యీ దిగువ యత్రమును రు. 1/- మనియార్డరుద్వారాగాని, పోస్టు బిళ్ళల ద్వారాగాని పంపించుచూ వుత్తరం వ్రాయుచవలయును.

పదరు కంపెనీవారు గవర్నమెంటు ఆఫ్ మెద్రాసు 8 పెరసంటు బాండ్లుమీద యిరవై అయిదు వేలరూపాయలకు పెట్టుబడి పెట్టియున్నారు.

శ్రీ వెంకటరమణ చిట్ ఫండ్సు

ధవళేశ్వరం, తూర్పు గోదావరి జిల్లా. రిజిస్టర్డు నెం. 6112

ఈ స్కీములో ప్రయోజనాలు పొందినవారు మొదటి వాయిదా గొల్లవల్లి లక్ష్మి రు. 110/- ధవళేశ్వరం రెండవ వాయిదా ధర్మల మువిరాజు రు. 120/ ధవళేశ్వరం ప్రయోజనాలు పొందినవారికి కట్టిన డబ్బుతో యిచ్చివేయడమైనది వారు మరల వాయిదాలు కట్టనవసరములేదు, ఏజంట్లకు మంచి కమీషను యివ్వబడును.

పేరుకే నవాబును

శ్రీ మెహిదినవాజ్ చమత్కృతి

కర్నూలు, నవంబరు 29: పేరు నవాబ్ కే కాని పుట్టు నవాబ్ కాదు. అని ఆరోగ్యమంత్రి శ్రీ మెహిదీనవాజ్ యార్ జంగ్ అన్నారు.

నిన్న సాయంత్రం పురపాలక సంఘం తిరుపున స్వాగతం చెపుతూ అధ్యక్షుడు శ్రీ మహబూబ్ అలీఖాన్ ఇట్లా అన్నారు:"నవాబ్ మెహిదీయార్ జంగ్ బహదూర్" పుట్టింది నవాబ్ వంశంలో పెరిగింది నవాబ్ పలెకనుక ఉదారంగా పురపాలక సంఘం కోరికను మన్నించగలరని ఆశిస్తున్నాం

ఆరోగ్య మంత్రి సమాధానం ఇస్తూ ఇలా అన్నారు:- మా అధ్యక్షుడు నన్ను నవాబ్ అని అన్నారు. మీరు పొరపాటు అర్థం చేసుకోకపోవచ్చును. నేను పెట్టునవాబ్ కేగాని పుట్టునవాబ్ ను కాను. ఏదో ఉద్యోగ నిర్వహణలో తుళోక లభించింది అంతే. నేను మధ్య తరగతికుటుంబంలో పుట్టినవాడిని కనుక నన్ను అల్లాగే చేల్కొనగలరని ఆశిస్తున్నాను"

గన్నవరం ఆకిరిపల్లి రోడ్డుకు కంకర

బందరు, నవం 80: గన్నవరంనుంచి ఆకిరిపల్లి వరకూ రోడ్డు వేసిన మట్టి రోడ్డును కంకర రోడ్డుగా చేయించవలసిందిగా ఇటీవల జరిగిన కృష్ణాజిల్లా ప్రణాళికలు, అభివృద్ధి సంఘం జిల్లా బోర్డు ప్రత్యేకాధికారికి సూచించింది సమావేశానికి జిల్లా కలెక్టరు అధ్యక్షత వహించారు.

అవసరమైన పనులకు భూములను ఇప్పటికంటే త్వరగా తీసుకోడానికి వీలుగా భూస్వాధీనపు చట్టాన్ని సవరించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు. ఆకిరిపల్లి, కంచికచర్ల, మైలవరం తదితర గ్రామాలలో, తాగి, అవసరాల సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిందిగా కోరారు అవసరమైన గ్రామాలలో చవక దుకాణాలను ఏర్పాటు చేయించుమని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఎమ్మిగనూరు పూర్వ విద్యార్థుల సంఘం

ఎమ్మిగనూరు, నవంబరు 80: బోర్డు ఉన్నతపాఠశాల పూర్వ విద్యార్థుల సంఘానికి దిగువ పథ్యులతో కార్యవర్గం ఎన్నికైంది.

అధ్యక్షులు ఎం. సి. శివన్న (అధ్యక్షుడు), ఎస్. తిప్పన్న (ఉపాధ్యక్షుడు), జి. ఎస్. అబ్దుల్ కరీమ్ (కార్యదర్శి), బి వరరాజరావు (సంయుక్త కార్యదర్శి), జి. పంపన్న (కోశాధికారి) మరో 10 మంది పథ్యులు.

సంఘ ప్రారంభోత్సవం వచ్చేనెల 15 వ తేదీన శ్రీ బి. సుబ్బరాజారావు అధ్యక్షతన జరుగుతుంది.

గుంటూరుజిల్లా పొగాకు రైతుల సహకార సంఘం

ఒంగోలు, నవంబరు 80: గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారుల సహకార సంఘానికి దిగువ పథ్యులతో నూతన కార్యవర్గం ఎన్నికైంది.

అధ్యక్షులు రావూరి జగ్గయ్య (అధ్యక్షుడు), కనమల్లపూడి సత్యనారాయణ (ఉపాధ్యక్షుడు), కాళిదాసు శంకరయ్య (కార్యదర్శి), అడపా వీరారెడ్డి, త్రిపురనేని వెంకటేశ్వరరావు (సంయుక్త కార్యదర్శులు) పి. వెంకటేశ్వర్లు, (కోశాధికారి)

అమ్మకము

దినసరి కొచ్చిన 4" పైపుగల పాత ఉక్కు బిట్టులోగ్ పైపులు రెడీస్టాక్ నుంచి లభ్యమవును. వివరములకు:
K. T. Steel Industries Private Ltd, Broach Street, Dana Bunder, Bombay-9 కాయవలెను

అమ్మకము

8/18 మౌంట్ రోడ్, మద్రాసు 2 వద్ద 9-12-56 ఉ. 10-15 గంటలకు ఉపయోగించిన 2 వాలుగు దళములు ట్రయిలర్స్ (12' × 7') మద్రాసు-1 వారిచే అమ్మబడును.

CONCESSION SALE
At less than half price
Only for a month
Each watch gtd 5 years
ALARM TIME PIECE
German Alarm 32/ 12/
Superior " 24/ 14/-
Pocket watch 20/ 12/-
No. 61, Size 10½
5 Jewels Rolled Gold 30/- 16/-
15 Jewels Rolled Gold 52/- 30/-
No 62 Size 7½
5 Jewels Rolled Gold 50/- 25/-
15 Jewels Rolled Gold 72/- 35/-
No. 63 Size 10½
15 Jewels Waterproof 80/- 35/-
15 Jewels Non " 70/- 32/-
5 Jewels Rolled Gold 40/- 18/-
FREE INDIA WATCH Co.
PO. BOX NO. 6724, CALCUTTA-7

హత్యకు పోలీసు బెదురు మరుగు

ముద్దాయికి జీవిత ఖైదు

బందరు, నవంబరు 29: పెడన పరిసరాలలోని దక్షిణ తెలుగుపాలెం గ్రామస్తుడు చిరువళ్ల వెంకటేశ్వర్లను 24-5-56 న దండిన శేరాలికి పరసా వెంకటేశ్వర్లకు యావజ్జీవితి ఖైదు, అతని వెండి మొలతాడు కొట్టేసినందుకు రసం పత్తి రాల ఖైదు కృష్ణా జిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఎస్. ఓబులరెడ్డి విధించారు.

చిరువళ్ల వెంకటేశ్వర్లూ, అతని తిమ్మయ్యను విద్యమా 24-5-56న తిమ్మలెతోటలో పని చేస్తున్నారు. అంతలో పరసా వెంకటేశ్వర్లు వచ్చి తిమ్మలెతోటకు నీరు కట్టడానికి సహాయం రమ్మన్నాడు. వాళ్లు "రాము"అన్నారు ఆ తరువాతి ముద్దాయి వెంకటేశ్వరూ ఎక్కడో పారాతాగారు. అంతలో సిగరెట్టుకోసం అని ముద్దాయి వెనక్కి వెళ్లి పోలీసులు వస్తున్నారన్నాడు. ఇద్దరూ దిగ్గరలోని తోటలోకి పరుగెత్తారు. బాగా మరుగుగా ఉన్న చోటికిపోయినతరువాత ముద్దాయి చిరువళ్ల వెంకటేశ్వర్లను కిందపడేది తువాలాతో గొంతుకు ఉరిపోసి చంపాడని శేరాలోపసులు చెప్పారు.

శేరాలోపసుల తరపున 19 మంది సాక్షులనూ ముద్దాయి తరపున ఒక సాక్షినీ విచారించారు. శేరాలోపసుల తరపున శ్రీ కె. పి. మల్లికార్జునరావు, ముద్దాయి తరపున శ్రీ జి. ఎస్. ఆనందరావు వాదించారు.

కాజేసిన డబ్బు కోసం హత్య

బందరు, నవంబరు 29: హరిబాబు అనే 20 సం॥ యువకుని శవం రామవాయుడుపేటలో పెంన్న రాత్రి కనిపించింది. రాబర్టుపేట పోలీసు ఇన్స్పెక్టరు నిన్న శవపంచాయితీ జరిపించారు.

హరిబాబు ఎవరి జేబు నుంచో రూ 210 చిలర ఉన్న పర్సు కొట్టేశాడట. హరిబాబూ, చంద్రయ్యా స్నేహితులు. హరిబాబు కొట్టేసిన సొమ్ము తానుకాజేయడానికి హరిబాబును చంద్రయ్య చంపాడని శవ పంచాతీలో తేల్చారు. చంద్రయ్యను పోలీసులు దగాయించగా సొమ్మును అతని తల్లి ఇచ్చి వేసిందట. ఇంకా దర్యాప్తు జరుగుతోంది.

ఉద్యోగ నియామకాలు

హైదరాబాదు, డిసెంబరు 1: శ్రీ సి. కోటేశ్వరరావు జేవాదాయ ధర్మాదాయ శాఖ (గుంటూరు) కమీషనర్ కు అంతరంగిక సలహాదారుడుగా నియమితులయ్యారు.

కడప జిల్లాలో తహసీల్దారుగా పని చేస్తున్న శ్రీ ఎం. సి. బాక్ కృష్ణా జిల్లాలో శ్రీ కె. పుణుపా తిమ్మనాయుడు స్థానంలో కాంట్రాక్టు డిప్యూటీ కలెక్టరుగా నియమితులయ్యారు.

శ్రీ కె. పుణుపా తిమ్మనాయుడు పూజ పీడులో శ్రీ ఎం. సత్యనారాయణరావు స్థానంలో అదనపు అసిస్టెంటు సెటిల్ మెంటు ఉద్యోగిగా నియమితులయ్యారు.

పశ్చిమ-కృష్ణా జిల్లా వాణిజ్య సుంకాల అధికారి శ్రీ జి. వెంకటేశ్వరరావు 40 రోజులు సెలవు మంజూరైంది. (ఈనెల 8 వ తేదీనుంచీ)

సుంకాలు వాణిజ్య సుంకాల డిప్యూటీ అధికారి శ్రీ ఎస్. సంజీవరాయచెట్టి శ్రీ జి. వెంకటేశ్వరరావు స్థానంలో పశ్చిమ కృష్ణాజిల్లా వాణిజ్య సుంకాల కాంట్రాక్టు అధికారిగా నియమితులయ్యారు.

కాకినాడ వాణిజ్య సుంకాల డిప్యూటీ అధికారి శ్రీ కె. వెంకటేశ్వరరావుని జయవాడ వాణిజ్య సుంకాల అదనపు అధికారిగా కాంట్రాక్టుగా నియమితులయ్యారు.

చిలువూరు, వడ్లమూడి గ్రామాల అభివృద్ధి

మంగళగిరి, నవంబరు 29: స్థానిక సంస్థల ఇన్స్పెక్టర్ జనరల్ శ్రీ రాఘవరెడ్డి, నిన్న జిల్లా పంచాయతీ అధికారులతో కలసి పెదవడ్లమూడి, చిలువూరు, వడ్లమూడి గ్రామాలు పందర్శించి అభివృద్ధి కార్యక్రమాలు ఎలా అమలు జరుగుతున్నదీ చూశారు. రహదారులు, మూతా శిశుపోషణ కేంద్రాలు అక్కడ జరిగే కృషిని చూశారు. పెద్దవడ్లమూడి చిలువూరు, గ్రామాలకు యీ ఏడాదికి కూడా అర్థగ్రాంటు లభించేటట్లు చూస్తామని చెప్పారు. పంచాయతీలు ఐక్యతతో కృషిచేయాలని కోరారు.

పామర్రులో భారత సేవక సమాజ శిక్షణ శిబిరం

గుడివాడ, నవంబరు 80: తూర్పు కృష్ణాజిల్లా భారత సేవక సమాజం ఆధ్వర్యాన 1957 సంవ॥ జనవరి 1 తేదీ నుండి 14 తేదీ వరకూ పామర్రులో విద్యార్థి శిక్షణ శిబిరం నిర్వహించ స్తారనీ, శిక్షణ పొందగోరే విద్యార్థులకు ప్రయాణ ఖర్చులు భరిస్తే ఖర్చులు ఇస్తారనీ సమాజ సమావేశకార్యదర్శి శ్రీ ఆదుసు మిల్లి విశ్వేశ్వరరావు ప్రకటించారు.

శిక్షణానంతరం విద్యార్థులకు యోగ్యతాపత్రాలు బహూకరిస్తారు వివరాలు శ్రీ విశ్వేశ్వరరావుకు వ్రాసి తెలుసుకోవచ్చు. (భారతి సేవక సమాజ కన్వీనర్, గుడివాడ)

ఇనాంగ్రామోద్యోగుల జీతాలు

తూర్పు గోదావరిజిల్లా సంఘం వినతి

కాకినాడ, నవంబరు 28: ప్రభుత్వం వ్యవధిలో చేసుకున్న జమీందారీ గ్రామాలలో గ్రామోద్యోగులకిస్తున్న జీతాలనే ఇనాం గ్రామాల ఉద్యోగులకు కూడా యివ్వాలని రాష్ట్ర సంఘం ద్వారా ప్రభుత్వాన్ని కోరడానికి జిల్లా గ్రామోద్యోగ సంఘ కార్యవర్గం నిశ్చయించింది. సమావేశానికి శ్రీ జేకరాజు నరసింహమూర్తి అధ్యక్షత వహించారు.

జమీందారీ వచ్చే గ్రామోద్యోగులందరికీ వారి గ్రామాల దూరంతో నిమిత్తం లేకుండా రూ 15 జీతాలు ఇవ్వాలని కోరారు. జమా ఖర్చు నిషేధిక ఆమోదించారు.

పుత్తూరుకు నీటి సరఫరా

పథకం దర్యాప్తుకు పంచాయతీ మంజూరు

కాళహస్తి, నవంబరు 29. పుత్తూరు పంచాయతీ నిన్న డాక్టర్ వైద్యనాథ ముదలియార్ అధ్యక్షతన సమావేశమై నీటి సరఫరా పథక పరిశీలనకు అయ్యే ఖర్చుగా రు 4800 ప్రభుత్వాని కివ్వాలని తీర్మానించారు. దాపరిసుంటు, చాకలిపేట, కళ్యాణపురంలలో త్రాగ్తగా రోడ్డువేయాలని నిర్ణయించారు. పాఠశాల భవనంలో కట్టడాలకు వేయి రూపాయల విరాళం ఇవ్వాలని తీర్మానించారు

చుండూరు విజ్ఞాన నిలయం వార్షికోత్సవం

చుండూరు, నవంబరు 80: యువజన విజ్ఞాననిలయం ప్రథమ వార్షికోత్సవం ఇటీవల శ్రీ అంబడిపూడి వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది.

ఆంధ్ర హారవతి పరిషత్తు కార్యదర్శి శ్రీ పులిజాల హనుమంతరావు సభను ప్రారంభించారు. శ్రీ ఎస్. భాస్కరరావు పద్యాలతో సభికులకు స్వాగతం చెప్పారు. శ్రీ మందుకొండ శివలింగయ్య అధ్యక్షతన సంఘం తిరుపున ప్రసంగించారు. సంస్థ కార్యదర్శి శ్రీ పి. లక్ష్మయ్య వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీ ఎం. సత్యనారాయణ విజ్ఞాన సముపార్జన ప్రాముఖ్యాన్ని గురించీ శ్రీ పి. రంగాచార్యులు భారతీయ సంస్కృతిని గురించి, ప్రసంగించారు. శ్రేయోరులు ఎన్. పరసింహశాస్త్రి, టి. వి జి. కె. శర్మ, కోలాచల రామచంద్రమూర్తి తదితరు ప్రముఖులుకూడా మాట్లాడారు.

విద్యార్థులు గాంధీజీచరితం బుర్రకథ చెప్పారు. పల్లగొండ ఉన్నత పాఠశాల అధ్యాపకుల ఆరోగ్య, విద్యా విషయాలను తెల్పే ప్రదర్శన ఏర్పాటుచేశారు.

రాజంపేట తాలూకాలో ప్రణాళికా ప్రచారం

కడప, నవంబరు 80: జిల్లా ప్రణాళికా ప్రచార శాఖాధికారి శ్రీ సి. రంగనాథం గతవారంలో రాజంపేట తాలూకాలో జాతీయవికాస విస్తరణ పథకంక్రింద చేరిన గ్రామాలు పర్యటించి ద్వితీయప్రణాళికను ప్రచారం చేశారు.

కొమ్మనువారిపల్లెలో జరిగినసభలో ప్రసంగిస్తూ వ్యవసాయ రంగంలో ఉత్పాదకశక్తిని పెంపొందించవలసి వున్నదన్నారు. ప్రచార కార్యక్రమాలు వివరించారు. సాహిత్యం, చలనచిత్రాలు, సంచార దళాల ద్వారా ప్రచారం చేస్తున్నామని ప్రజలుఎక్కువగా పాల్గొనాలని కోరారు.

శ్రీ వై. వెంకటసుబ్బారెడ్డి, శ్రీ రంగారావు ప్రసంగించారు.

పెద్దాపురంలో కేడెట్ దళశిబిరం ముగింపు

పెద్దాపురం, నవంబరు 28: జిల్లా జాతీయ కేడెట్ దళ శిక్షణ కేంద్రం నిన్నటితో ముగిసింది.

సభకు శ్రీ సుప్పల రామారావు అధ్యక్షత వహించారు. జాతిమత విభేదాలు లేకుండా క్రమశిక్షణతో దేశాభివృద్ధికి కృషిచేయాలని విద్యార్థులను అధ్యక్షుడు కోరారు. త్యాగం, సేవాసక్తి, పెంపొందించుకోవాలని చెప్పారు. దేశరక్షణలో అవసరసమయంలో యీ దళాలు నిర్వర్తించవలసిన ముఖ్యమైన పనులున్నాయన్నారు.

శ్రీ వ్యాఘ్రప్ప, శ్రీ తిరువంగళాచారి, ప్రభృతులు మాట్లాడారు. బహుమతులు పంచిపెట్టారు.

వంగనూరులో 10 మంది అరెస్టు

కాళహస్తి, నవంబరు 29: వంగనూరుపై పోలీసు అధికారులు శ్రీ కె. శివిడ్, తదితరులు తమ సిబ్బంది సహాయంతో దాడిచేసి 10 మందిని అరెస్టు చేసి దొంగసారా, తయారీ పరికరాలు వశపర్చుకున్నారు. పంది పిప్పంపై దాడిచేసి 4 గురిని అరెస్టు చేశారు

పొన్నూరు పంచాయతీ

మంగళగిరి, నవంబరు 28: పొన్నూరు పంచాయతీ అధ్యక్షుడుగా శ్రీ అప్పారావుపేట శేషగిరిరావు ఎన్నికైనారు.

వివిధదేశాల విజ్ఞానం

వేదాపరిణతికి అవసరమని రాష్ట్రపతి హితవు

న్యూఢిల్లీ, నవంబర్ 80: ప్రపంచంలోని వివిధదేశాలలో చిందరవందరగా వ్యాపించిన విజ్ఞాన అంశాలను క్రోడీకరించే పక్షంలో మూర్ఖత్వం పటాపంచలై, మానవ మేధ సమగ్రంగా రూపొందగలదని రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ చెప్పారు.

భారతి సంస్కృతికి సంబంధించిన అంతర్జాతీయ పరిషత్తు ద్వితీయానికి కంపు స్థాపనచేస్తూ రాష్ట్రపతి యింకా యీవిధంగా అన్నారు:

"ప్రాచ్యదేశాలవారిలో భాషాపరిశోధనకు అవేక్షకులు జరగలేదనే చెప్పాలి. అయితే యీ దేశాల పండితప్రకాండులు, తమ తమ భాషాలను పరస్పరం పోలుచరించుకుంటూ వేదాన్నారని యిరిత్రా అనుకోవటం మనం వింటున్నాం. ఈ విజ్ఞానాన్ని హరాయించుకోని కారణంగా, మన వ్యక్తిత్వం అసమగ్రంగానే ఉండిపోయింది. పైగా యుగయుగాల్లో మానవ మేధ సాధించిన అభివృద్ధిని మనం సమగ్రంగా నిర్వర్తించలేకపోయాం.

"ఇలాంటి అంశాలపై పరిశోధన జరపటంద్వారా, విజ్ఞాన సంతతి సమగ్ర ఏకముఖంగా జరిగిన వివిధ ప్రజల కృషి అవగతం అవుతుంది."

మోటారు కార్మిక సంఘాల విలీనం

జాతీయట్రేడ్‌యూనియన్ ఆంధ్ర శాఖ కృషి

అనపర్తి, నవంబరు 27: జాతీయ కార్మిక సంఘాల కాంగ్రెసు సర్వసభ్య సమావేశం వచ్చేనెల 15, 16 తేదీలలో హైదరాబాదులో జరపాలని కేంద్ర పాలకవర్గం తీర్మానించిందంటకు తమ హర్షాన్ని సూచిస్తూ ఆంధ్రవిభాగం కార్యవర్గ పథ్యులు 25 వ తేదీన విజయవాడలో సమావేశమై తీర్మానించారు

సమావేశానికి శ్రీ ఎం. వి. సోమసుందరం అధ్యక్షత వహించారు. శ్రీయుతులు గొతు లచ్చన్న, వేముల పూర్ణయ్య, జి. వి. ఆంజనేయశర్మ, కొడాలి ఆంజనేయులు, సి. ఆర్. రాజు, పూర్ణ చంద్రరావు, ఆర్. ఎస్. అప్పలస్వామి, కె. సత్యనారాయణరావు ప్రభృతులు పాల్గొనగ్యారు.

ఈనెల 14, 15. తేదీలలో ఢిల్లీలో జరిగిన కేంద్రపాలకవర్గ సమావేశానికి హాజరైనట్టిన శ్రీ యుతులు సోమసుందరం, వి. వి. సుబ్బారావు అక్కడ జరిగిన చర్చల వివరాలు వివరించారు. అనంతరం శ్రీ గొతు లచ్చన్న కూడా ప్రసంగించారు.

కార్మిక సంఘాల కాంగ్రెసు హైదరాబాదు విభాగాన్ని ఆంధ్ర విభాగంలో విలీనం చేసే విషయంలోనూ, సర్వసభ్య సమావేశానికి తగిన ఏర్పాటుచేసే విషయంలోనూ అక్కడి నాయకులతో అధ్యక్షు కార్యదర్శులు జరిపిన సంతతాలను సమావేశం ఆమోదించింది.

ఆంధ్ర విభాగం దశుర్షవార్షిక సమావేశం వచ్చే నెల 80, 81 తేదీలలో జరపాలని కార్యవర్గం నిశ్చయించింది. అయితే ఎక్కడ జరపవలసింది నిర్ణయించటానికి శ్రీయుతులు కె. సత్యనారాయణ, వి. వి. సుబ్బారావు, డి. యస్. రెడ్డితో ఒక ఉపసంఘాన్ని నియమించింది.

అఖిల భారత రోడ్డు రవాణా కార్మిక సమాఖ్యకు అనుబంధంగా ఆంధ్రలో ఒక సంఘాన్ని నెలకొల్పాలని కొన్ని సంస్థలు చేసిన సూచనల ప్రకారం రాష్ట్రంలోని మోటారు కార్మికుల వివిధ సంఘాలను విలీనం చేసేందుకు కృషి పథ్యులతో మరో ఉపసంఘాన్ని నియమించారు.

భారత కార్మిక సంఘాల కాంగ్రెసు అధ్యక్షుడు కోరిక మేరకు ఆంధ్ర కార్మికప్రతినిధిగా సమావేశం శ్రీ గొతులచ్చన్నను నియమించింది.

కాంగ్రెసును బలపర్చండి

కార్మికులకు శ్రీ లచ్చన్న విజ్ఞప్తి

విజయవాడ, నవంబరు 29: లూసుడు బండ్ల కార్మికసంఘం యీనెల 25 వ తారీఖున శ్రీ గొతు లచ్చన్న నవధ్యానించింది. శ్రీ వేముల పూర్ణయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ భావన అప్పారావు, శ్రీ ఆర్. యస్. అప్పలస్వామి శ్రీ కొడాలి ఆంజనేయులు, శ్రీ రాళ్లపల్లి అమ్మగారి రామయ్య ప్రసంగిస్తూ కార్మికోద్యమానికి శ్రీ లచ్చన్న చేసిన సేవను ప్రశంసించారు. జాతీయ కార్మిక సంఘాల కాంగ్రెసును బలపర్చాలని కోరారు.

శ్రీ లచ్చన్న కార్మిక కాంగ్రెసు లక్ష్యాలు వివరించారు. శాంతియుత ఆందోళనతో తమ లక్ష్యము వి, హింస, ద్వేషం, పనికిరాదని చెప్పారు. పోవలిసిన్నట్టయితే స్థానికుల కార్మికులు సహకరించాలని కోరారు.

శ్రీ బి. అప్పారావు వందన మర్పించారు.

విద్యుచ్ఛక్తి సలహా సంఘాలు

వినియోగదార్లకు కూడా ప్రాతినిధ్యం

ఢిల్లీ, నవంబరు 80, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసే విద్యుత్ సలహా సంఘాలలో విద్యుచ్ఛక్తి వినియోగదారులకు కూడా ప్రాతినిధ్యం ఉండేటట్లు 1948 విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టాన్ని సవరించాలని లోక్ సభ పరిశీలక సంఘం సూచించింది.

ఈనివేదికను లోక్ సభకు శ్రీ ఎస్. కె. కాళీదాస్ సమర్పించారు.

విద్యుచ్ఛక్తిని సరఫరా చేయడానికి అనుమతిపొందిన సంస్థలు ఏడాదికొక్కసారే రేట్లను మార్చాలని అనలబిలులో సూచించారు కాని తరచుగా మార్చి పరిశీలక సంఘం తిగ్గించి, ఆపంస్థ అభిమతం ప్రకారం ఎన్నిసార్లైనా రేట్లను తిగ్గించవచ్చునని, రేట్లను హెచ్చించేపనుయందలో మాత్రం 2 నెలల వ్యవధి తీసుకోవాలని పరిశీలక సంఘం సూచించింది. ఆదాయం, లాభాలపై అధిక పన్నులు వెల్లించవలసినప్పుడు ఈ విధముండే వెల్లించవచ్చునని సూచించారు (ప్రతి ఏటా వెల్లించేఆదాయపుపన్నుకు అధికముంటానికి (సూపర్ టాక్స్) పరుగు మైన మొత్తాన్ని తరువిధి కేటాయించాలని కూడా పేర్కొన్నారు.

గిరిజనుల ఆధ్యాత్మిక అభివృద్ధి

పంత్ భావం

న్యూఢిల్లీ, నవంబర్ 80: గిరిజనుల ఆర్థిక స్థితిగతులతోపాటు వారిలో సంస్కృతి, ఆధ్యాత్మిక భావాలను అభివృద్ధిపరచాలని కేంద్రమంత్రి పండిత గోవిందవల్లభపంత్, కేంద్ర గిరిజన సలహాసమితి సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

గిరిజనులను కేవలం కార్మికులుగా మాత్రమే కాకుండా, ఆత్మగౌరవగల పౌరులుగా రూపొందించటంవల్ల సంఘం విశేష ప్రయోజనాన్ని పొందగలదని శ్రీ పంత్ చెప్పారు.

వీరు అనాగరికులు, వెనకబడ్డవారని అనుకోవటం పొరపాటనీ, దక్కనివ్వేచ్ఛ, స్వాతంత్ర్యభావాలు వీరి సొమ్మని మంత్రి అన్నారు.

నూనెగానుగలపై పన్ను రద్దు

ఆంధ్రప్రదేశ్ తెలుగ మహాసభ విజ్ఞప్తి

అమలాపురం, నవం 26: ఆంధ్రప్రదేశ్ తెలుగ మహాసభ యీనెల 22 వ శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. వేయిమంది పాల్గొన్నారు.

గానుగ నూనెలో ఇతర నూనెలు ఏవీ కలపరాదనీ, సంఘీయులంతా గానుగనూనెనే వాడాలని, సహకార సంఘాలలో చేరాలని, విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు వి. వి. రమణయ్య, జి. జానకరాజు, దేవగానుగల ముత్యాలు, సత్యనారాయణ, జి. జానకరాజు, వి. వి. రామయ్య, ఎ. సూర్యనారాయణమూర్తిదొర, జి. సత్యనారాయణ, ప్రభృతులు ప్రసంగించారు.

నూనె గానుగలు, వాటినుంచి ఉత్పత్తిఅయ్యే పరుపులపైన, స్థానిక సంస్థలు పన్నులు విధించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. హైదరాబాదు ఖాదీ గ్రామ పరిశ్రమల సంస్థ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతంలోని 11 జిల్లాలకు కూడా వర్తింప జేయాలని కోరారు.

ప్రాంతీయ శాఖాధికార సంఘానికి శ్రీయుతులు వి. వి. రమణయ్య, జి. వీరప్ప, జి. పెద్దిరెడ్డి, దేవగానుగల ముత్యాలు, గుంపన సత్యనారాయణ, పరవస సత్యం, జాని అప్పలస్వామి, లను ఎన్నుకున్నారు. సహకార సంఘాల రిజిస్ట్రేషన్, ఋణాల మంజూరులో ఆలస్యం జరుగుతున్నదని ఆక్షేపణ విమర్శించారు.

స్థానిక సంస్థలు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు నూనెగానుగల పరిశ్రమను ప్రోత్సహించాలని కోరారు.

నూనెగానుగలపై పన్నురద్దు

ఆంధ్రప్రదేశ్ తెలుగ మహాసభ విజ్ఞప్తి

అమలాపురం, నవం 26: ఆంధ్రప్రదేశ్ తెలుగ మహాసభ యీనెల 22 వ శ్రీ కె. సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. వేయిమంది పాల్గొన్నారు.

గానుగ నూనెలో ఇతర నూనెలు ఏవీ కలపరాదనీ, సంఘీయులంతా గానుగనూనెనే వాడాలని, సహకార సంఘాలలో చేరాలని, విజ్ఞప్తిచేశారు.

శ్రీయుతులు వి. వి. రమణయ్య, జి. జానకరాజు, దేవగానుగల ముత్యాలు, సత్యనారాయణ, జి. జానకరాజు, వి. వి. రామయ్య, ఎ. సూర్యనారాయణమూర్తిదొర, జి. సత్యనారాయణ, ప్రభృతులు ప్రసంగించారు.

నూనె గానుగలు, వాటినుంచి ఉత్పత్తిఅయ్యే పరుపులపైన, స్థానిక సంస్థలు పన్నులు విధించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు. హైదరాబాదు ఖాదీ గ్రామ పరిశ్రమల సంస్థ చట్టాన్ని ఆంధ్ర ప్రాంతంలోని 11 జిల్లాలకు కూడా వర్తింప జేయాలని కోరారు.

ప్రాంతీయ శాఖాధికార సంఘానికి శ్రీయుతులు వి. వి. రమణయ్య, జి. వీరప్ప, జి. పెద్దిరెడ్డి, దేవగానుగల ముత్యాలు, గుంపన సత్యనారాయణ, పరవస సత్యం, జాని అప్పలస్వామి, లను ఎన్నుకున్నారు. సహకార సంఘాల రిజిస్ట్రేషన్, ఋణాల మంజూరులో ఆలస్యం జరుగుతున్నదని ఆక్షేపణ విమర్శించారు.

స్థానిక సంస్థలు రాష్ట్ర కేంద్రప్రభుత్వాలు నూనెగానుగల పరిశ్రమను ప్రోత్సహించాలని కోరారు.

నమూనా అంబర్ చరఖాలు

హైదరాబాదులో తయారు చేసే కృషి

హైదరాబాదు, నవం 29: అఖిల భారత ఖద్దరు, గ్రామ పరిశ్రమల మండలి నిర్ణయించిన నమూనా అంబర్ చరఖాలను తయారు చేయించేపని వంటనే ప్రారంభించాలని పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య డైరక్టరు నిర్ణయించారు

పరిశ్రమల మంత్రి శ్రీ వి. వి. రాజా యీ సమావేశానికి అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో సుమారు 18,500 అంబర్ చరఖాలు వాడుకలోకి తీసుకురావాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. గ్రామాలలోని ప్రజల ఆర్థిక స్థితికి పెన్నుముకవంటివైన ఖద్దరు గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి తమ సమాఖ్య కృషి చెయ్యాలని రాజా విజ్ఞప్తి చేశారు.

కాదార్ పాలనకు ఖాతర్ లేదు

1 వ పేజీ 7వకాలం తరువాయి

సుంపులుగా హంగరీకి తిరిగి వచ్చినట్లు ప్రజారక్షణ మంత్రి డాక్టర్ ఫెరెంచ్ మ్యూనిక్ చెప్పారని యీ రేడియో తెలియజేసింది.

కాదార్‌తో కె. పి. యస్. మీనన్ చర్చలు

బుడాపెస్టు డిసెంబరు 1: హంగరీ ప్రధాని శ్రీ జానోస్ కాదార్ తదితర మంత్రులతో పంథా మణల జరిపే నిమిత్తం మాస్కోలోని భారతి రాయబారి శ్రీ కె. పి యస్. మీనన్ రేపు యిక్కడికి వస్తారు.

శ్రీ మీనన్ హంగరీ రాయబారి పదవినికూడా నిర్వహిస్తున్నారు. విరిక్కడ 10 రోజులు గడుపుతారు.

కొద్ది రోజుల్లో ఖోస్లానివేదిక

డాక్టరు జగన్నాథ్ ఖోస్లా, హంగరీలో తాము కలిగిన దూసిన స్థితిగతులను త్వరలో శ్రీ నెహ్రూకు నివేదిస్తారని అనుకుంటున్నారు. వీరు శ్రీ నెహ్రూ ప్రతినిధిగా హంగరీలోని శ్రీ కాదార్ ను అనేక పర్యాయాలుకలుసుకొని సంభాషించారు

కాదార్‌తో కార్మిక రాయబారాలు

ఇదిలా ఉండగా, పోలియుట్ సైన్యాల ఉపసంహరణ, స్వేచ్ఛగా ఎన్నికలు జరపటం త్రిఇమ్రీనాజ్ పునఃప్రతిష్ఠయని చేయటం పరిశీలనల నిర్వహణలపై బుడాపెస్టు కేంద్ర కార్మిక సమితి, ప్రధానితో సంప్రదింపులు సాగిస్తున్నారు.

అమెరికాకు హంగరీ శరణార్థులు

అగస్టా (జార్జియా) డిసెంబర్ 1. హంగరీనుంచి వేలసంఖ్యలో వస్తున్న శరణార్థులలో ఆస్ట్రియా సతమతం అవుతున్న కారణంగా, 21500 వరకు యీ శరణార్థులు అమెరికాకు రాబోవచ్చునని అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్ ప్రకటించారు.

కార్మిక విప్లవ సమితి అధ్యక్షుని అరెస్టు

బాస్, డిసెంబర్ 1: పోలియుట్ అధికారులు, హంగరీ కార్మికుల విప్లవ సమితి అధ్యక్షుడు శ్రీ జోసెఫ్ దుడాస్‌ను, పట్టుకొని బుడాపెస్టు పార్లమెంటు భవనంలో అరెస్టు చేశారని పశ్చిమ జర్మనీ వార్తా సంస్థ ప్రకటించింది. వీరి అరెస్టు రెండు రోజుల క్రితం జరిగింది.

బుడాపెస్టు సమీపంలో ఉన్న కొండల్లో శ్రీ దుడాస్ అజ్ఞాతంగా ఉన్నారనీ, ప్రధాని శ్రీ కాదార్‌తో చర్చలకు స్వేచ్ఛగాపోవచ్చునని సుత్తిపెట్టి, రహస్య అధికారులు వీరిని అక్రమంగా అరెస్టు చేశారనీ యీ వార్తా సంస్థ తెలియజేసింది.

కార్పేథియన్ కొండల్లో నాజీకు శరణ్యం

వెల్గ్రేడ్, డిసెంబర్ 1: హంగరీ మాజీ ప్రధాని శ్రీ ఇమ్రీనాజ్, అయారీ అనుచరులు, కార్పేథియన్ కొండల్లోని పెపైయా వద్ద ఉన్నారని వెల్గ్రేడ్ రేడియో ప్రకటించింది. వీరి నివాసం, బుఖారెస్టుకు ఉత్తరంగా 65 మైళ్ళ దూరంలో ఉన్నది.

శ్రీనాజ్ ప్రభృతులు యుగోస్లావియా రాయబార కార్యాలయాన్ని వదలిన సమయాన పోలియుట్ రక్షక దళాలు, వీరిని రహస్యంగా తరలించాయని యీ రేడియో తెలియజేసింది.

మంత్రుల కార్యక్రమం

హైదరాబాదు, డిశం 1: ముఖ్యమంత్రి శ్రీ సీలం సంజీవరెడ్డి ఈ నెల 6 వ బయలుదేరి ఢిల్లీ వెళ్తారు.

పన్నుల విధానం మన స్థితికి అనువుగా మారాలి

ముందు రెండవ ప్రణాళిక సానుకూలం కావాలని మంత్రి ప్రసంగం

ఢిల్లీ, డిశెంబరు 1: ప్రస్తుతపు పన్నుల విధానం ఉచితంగా లేదనీ దీనిని క్రమంగా మార్చి జాతీయ ఆర్థిక విధానానికీ, భవిష్యత్తులో రూపొందనున్న విధానానికీ అనుగుణంగా తీర్చి దిద్దాలనీ ఆర్థికమంత్రి శ్రీ టి టి కృష్ణమాచారి నిన్న కొత్త పన్నులను వివరిస్తూ అన్నారు.

ఆర్థిక మంత్రి ఉపన్యాసం పాఠం:

"ఇటువంటి బిల్లులను ప్రతి పార్లమెంటు సమావేశపుడూ నిజానికి పెద్దగా మాట్లాడవలసిన అవసరం ఏమీ వుండదు. అయితే ఇందులో కొన్ని ప్రతిపాదనలు చెప్తున్నాను గనుక రెండుమాటలు చెప్పదలచుకున్నాను.

ప్రణాళికను గూర్చి చర్చ జరిగినప్పుడు దేశం ఆర్థికస్థితి గూర్చి సమీక్షించి వున్నాను. అప్పుడు మాట్లాడుతూ, దేశానికి పొదుపుగా ద్రవ్యోల్బణం భయంలేక పోయినప్పటికీ, కొన్ని కొన్ని పట్టులలో కష్టం తప్పనిసరి అవుతున్నది అన్నాను. ఇప్పుడు కూడా పరిస్థితి అట్లా నేవుంది. ప్రణాళిక అమలుతోడనే పాటుగా ప్రారంభం అయిన దగ్గరనుంచి ఈ కష్టం కూడా కొంత పెరుగుతుంది.

ఒక్క కి వారాలపాటు టోకుధరల అంకెనూచి ఒకవిధంగా స్థిమితంగా వుంది. కాని సెప్టెంబరునుంచి పెరుగుతూ వచ్చింది. ఈ ధరలు పెరుగుదలలో నే వున్నాయా, లేక స్థిమితంగా నిలబడతాయా, ఇప్పుడే చెప్పమంటే, చెప్పడం కష్టం. రంగులు ఎట్లా వున్నాయి, అంతర్జాతీయ పరిస్థితులు ఎట్లా మారుతాయి; మొదలైన వాటిమీద ఈ హెచ్చుతగ్గులు, లేక స్థిమితం గా వుండటమూ ఆధారపడి వుంటుంది. ఏమైనా ఈ ధరల వ్యవహారాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూవుండాలి వస్తువులకు గిరాకీ అధికం కావుండా చూసుకుంటూ వుండాలి. ప్రస్తుతం దేశంలో ప్రజలవద్ద నిలువకోసం 147 కోట్లు అధికంగా చలామణీలోవుంది. బ్యాంకులు ఇస్తున్న పరపతిసౌకర్యం అదీ పూర్వం కన్నా 168 కోట్లు పెరిగింది. ఈ సంవత్సరం మార్కెట్టు విడిచి వస్తువులు నిలుపుకోవడం అన్నా తిప్పుకోవడం బజారులో తిరిగింది. ఇది ఇట్లా తగ్గడానికి పెద్దకారణం దిగుమతులు అధికం కావడం. అందువల్ల డబ్బుకు గిరాకీ హెచ్చింది. బ్యాంకులు పరపతి కటకటలాడింది. కనుక మార్కెట్టు యొక్క ఈ కటకటవల్ల వాణిజ్యము, పరిశ్రమలు దెబ్బతినకుండా ప్రభుత్వం చెయ్యవలసినదంతా చేసుంది. అయితే ధరల స్థితినిబట్టిచూస్తే, బ్యాంకులలో ప్రుత్తే పరపతిని కొంత హద్దులలో నియమించవలసిన అవసరంకూడా వుంది. ఇవి అన్నీ దేశంలోని వ్యవహారానికి సంబంధించిన విషయాలు గనుక అట్టే వివరించవలసిన అవసరం లేదు.

విదేశీ ద్రవ్యమానం

ఇప్పుడు ఈ ఆర్థిక వ్యవహారం ప్రత్యేకంగా క్రిందటి మాసం చివరనుంచి పరిస్థితి ఒకటి వుంది. అది విదేశీ ద్రవ్య వ్యవహారానికి సంబంధించింది 1956 మార్చినుంచి రిజర్వు బ్యాంకులోని విదేశీ ద్రవ్యం నిల్వలు రు 746 కోట్ల నుంచి రు 548 కోట్లకు పడిపోయినాయి అంటే 200 కోట్ల పైచిలుకు ఇది తగ్గిపోయినాయి అన్నమాట. ఇది ఇట్లా తగ్గడానికి ప్రణాళికా కార్యక్రమ నిర్వహణకు అవసరమైన యంత్రాలను వాటిని అధికంగా దిగుమతి చేసుకున్నవుండటం కారణం కావచ్చు; కాని ఈ పద్ధతిని ఈ నిల్వలు తగిలే మాత్రం ప్రమాదం అని చెప్పకతప్పదు. ఈ విధంగా ఈ నిల్వలను ఖర్చు పెటడం ఆట్టే కాలం సాగేందుకు వీల్లేదు ఇప్పటికే ఎంతవరకుదిగజారాలో అంతవరకు దిగజారాయి. ఇంతకన్నా దిగజారితే దెబ్బతింటాము. అందువల్ల ఈవిదేశీ ద్రవ్యాన్ని పొదుపు చేసుకోవడం అరికట్టడం ముఖ్యంగా అని దేశానికి, పార్లమెంటుకు కూడా విన్నవిస్తున్నాను. దేశంలో ధరలస్థితికన్నా ఇది అధిక ప్రాధాన్యం కలిగింది. రెండో ప్రణాళిక అమలుకు కావలసిన విదేశీద్రవ్యం అనుకున్న దానికంటే అధికంగా కావాలనే కనిపిస్తుంది. అందువల్ల మనం దిగుమతులను తగ్గించుకోవాలి ఎగుమతులను పెంచుకోవాలి. అంతేగాక విదేశాలనుంచి కూడా ద్రవ్యం మనదేశానికి వచ్చేట్లు చూడుకోవాలి.

అంతర్జాతీయ వ్యవహారం

ఈవిషయాన్ని గురించి మాటాడుతున్నప్పుడు అంతర్జాతీయ పరిస్థితిని గూర్చికూడా కొంత సమీక్షించవలసి ఉంటుంది ఈ సంగతులన్నీ సభవారికి కూడా తెలుసు. అందుచేత నేను కుప్పంగా సమీక్షిస్తాను. కూయెజ్ కాల్వను తెరిచివుంచాలన్న ప్రయత్నం చేస్తున్నామన్న వారు, అది మూతపడి పోయేట్లు చేశారు వారి దర్యలవల్ల ఆ కాల్వ పూర్తిగా మూతపడిపోయింది. ఇప్పుడు దాన్ని బాగుచెయ్యాలంటే ఆరు నెలలపైన పడుతుంది. కాని కాల్వ మళ్లీ సరిగ్గా పనిచెయ్యాలంటే ఎట్లా లేదన్నా ఇంకో సంవత్సరం పడుతుంది ఇంతకీ ఇంకా కాల్వను బాగుచేయడం ప్రారంభించలేదు ఎప్పుడు ప్రారంభిస్తారో తెలియదు. ఇదంతా తేలి. పరిస్థితి ఒక సంవత్సరం అన్నా పడుతుందని అందుచేత అన్నాను ఈ సూయెజ్ ప్రాంతంలో ఈయుద్ధం ప్రారంభించకముందు నూడా వాణిజ్య సౌకర్యాలు తగినట్లుగా వున్నాయనడానికి ఆస్కారం ఏమీ లేదు. ఈస్థితి ఒక్క సూయెజ్‌లోంచి పోయే ఓడల విషయంలో నే గాక, తిక్కన మార్గాలలో నడిచే వాటి పట్లకూడా కలుగుతోంది అందువల్ల నే ఓడలేవులు, భీమా రేట్లు అధికమైనాయి ఇక ఈ సూయెజ్ కాల్వను త్వరగా తెరుస్తారని ఆశిద్దాము. అప్పుడు ఈ పరిస్థితిని మన ప్రణాళికపని అవసరం కాకుండా తిట్టుకోగల్గుతాము. అయితే ఇప్పుడు ఇందులో ఆశకూ తావులేదు; నిరాశకు తావు లేదు. అంగుళాల ఒక్కటేమాట ఇప్పుడు చెప్పదలచుకున్నాను. కొన్ని పెలపాటు మనం ఆంతరంగిక పరిస్థితినిగూర్చి గాక, అంతర్జాతీయ పరిస్థితినిగూడా జాగ్రత్తగా చూసుకుంటూ అప్రమత్తులై వ్యవహరించవలసి వుంటుంది.

కొత్త పన్నులకు రెండు కారణాలు

ఇక ఇప్పుడు పన్నులు, వాటిని గూర్చి విధానం మొదలైన విషయాలకు వస్తాను. ఈ వ్యవహారాన్ని రెండు ముఖ్య అంశాలను మనస్సులో పెటుకొని నిర్ణయాలు చేస్తూవుండవలసి వుంటుంది. అంగుళాలో (1) ప్రణాళిక అవసరాలు. (2) దేశంయొక్క ఆర్థిక పరిస్థితి. మొదటి అంశాన్ని గురించి స్పష్టంగా చెబితే సరిపోతుంది ప్రణాళిక అనుకునే పెదవెత్తుకు పన్నాహం జరపవలసివుంది. సంపదలను అనితర పూర్వకంగా సమీకరించుకోవలసి వుంది. ఈ ప్రణాళిక కాలంలో పన్నులద్వారా 850 కోట్ల రూపాయలను ప్రభుత్వం సమకూర్చుకోవాలని పాలింపు కమిషన్ వారు అన్నారు. పోతే అందులోని అభివృద్ధి కార్యక్రమాలను అనుకు జరపడానికి అదిలో అనుకున్న దానికన్నా 4, 5 రెండంతలో అధికంగా ఖర్చు అయ్యేటు కన్పిస్తున్నది. ఇంగుకు బహుకారణాలు వున్నాయి. ప్రణాళికలో కొన్ని కొన్ని పద్దులకు డబ్బును తక్కువగా కేటాయించివుండటం అంగులో ఒకటి. దేశంలోను, విదేశాలలోగూడా ధరలు పెరగడం ఇంగువల్ల ఈ ప్రణాళికకు దేశంలో అధికంగా డబ్బును సమకూర్చుకోవలసిన అవసరం ఇప్పుడు మరీ ఎక్కువైంది.

ధరల పెరుగుదల

అదీకాక ప్రణాళికను ప్రకటించిన అనంతరంనుంచీ గూడా దేశంయొక్క ఆర్థికస్థితిగూడా కొంతమారింది. ధరలు రోజురోజుకు పెరగడమేగాని తగ్గడం లేదు' అంకెనూచి ఇప్పుడు 480 గా వుంది. ద్రవ్యోల్బణంగూడా హెచ్చుతోందిగాని తగ్గడంలేదు. దీన్ని అరికట్టడానికి జనంలో కొనుగోలు శక్తిని తగించాలి. ఆహారధాన్యాలు, వస్త్రాలు, ఉక్కు, సిమెంటు మొదలైన వాటికి గిరాకీ బలియడంగూడా ఈ కొనుగోలు శక్తి ఎంతగా అధికం అయింది తెలుస్తుంది. ఇప్పుడు దాన్ని అరికట్టాలి. లేదా కొత్తమార్గాలలో పెటాలి. కొత్తకొత్త వస్తువులకు గిరాకీ పెరిగేట్లు చెయ్యడమే ప్రణాళికయొక్క నిమ్నవృత్తమైన అర్థం. పనుకబడిన దేశాలు తగినంత గిరాకీలేక, తగిన పెటుబట్లులేక, తగినంతగా ఉత్పత్తి హానికరంగా వుంటాయి. ఇది ఒక విషమచక్రం లాంటిది. దీన్ని బహుస్థానాలలో కుంటికిం అయ్యేట్లు చేశాము. అంటే ఉత్పత్తిని పెంచుతూ, గిరాకీ విస్తరిల్లేటట్లు చూశాము. కాని ఈ గిరాకీ త్వరగా పెరిగితే, ద్రవ్యోల్బణం వచ్చి పడుతుంది. ఉత్పత్తి అవుతున్న వస్తువులన్నీ ఈగిరాకీ మించివుండకూడదు. ఈ ప్రణాళికలో ఒకభాగం ఉత్పత్తిని పెంచడం; ముఖ్యంగా నిత్యావసరాలయిన ఆహారం, వస్త్రం వంటి వస్తువుల ఉత్పత్తిని అధికం చెయ్యడం; రెండో భాగం పన్నులతో కొనుగోలు శక్తి కలేసు అరికట్టి పరిస్థితి సమితంగా వుంటేట్లు చూస్తూ అభివృద్ధి కార్యం నిరంతరాయంగా కొనసాగేట్లు చూడటం.

క్రిందటి పార్లమెంటు సమావేశంలో వస్త్రాలమీద ఎక్సైజు సుంకాన్ని పెంచింది. దేశంలో వస్త్ర కొటకం ఏర్పడకుండానూ, వస్త్రపు మిలువలవాళ్లు ముదనష్టపు లాభాలు సంపాయించకుండానూ చూడడం కోసమే ప్రతిపాదించి విధించడం జరిగింది ఇప్పుడు ప్రత్యేక సుంకాలను లేక కూటిపన్నులను పెంచవలసిన అవసరం కల్గుతున్నది ఇందువల్ల అవసరపు ఖర్చును తగ్గించడం భాగ్యమవుతుంది. అదాయంలోను, విభూతిలో తారతమ్యాన్ని తొలగించడం కూడి వస్తుంది. ఇప్పుడు ప్రతిపాదిస్తున్న పన్నులను ఈ రెండు ఉద్దేశాలతోను ప్రతిపాదిస్తున్నాను.

ఇంతవరకు భారతదేశం పన్నుల పద్ధతి ఒక నిమితమైన మార్గంలో పడలేదు. వీటివల్ల జాతీయ ఆదాయంలోంచి ఇంతమొత్తం ప్రభుత్వకోశంలోకి ఖచ్చితంగా పడుతుందని కాదు, ఇప్పుడు మన అభివృద్ధి ప్రణాళిక జయప్రదం కావాలంటే ఈ పన్నులపద్ధతి ఇప్పటికన్నా ఉచితంగావుండాలి. మారాలి. ప్రస్తుతం వున్న మూటపన్నుల రేట్లనుగూర్చి పంతమార్తింలో మార్చుకోవాలి. అదీ కాక అపెందడం ఎంతవరకు పోవాలో అంతవరకు పోయింది ఇంకా పెంచితే అశాంతి తెలెబాతుంది. అంగుళల ఇప్పుడు కొత్తరకంగా పన్నులను విధించవలసివుంది ఇంతవరకు ఈపన్నుల భారాలేకుండా తప్పించుకుతిరుగుతున్న మెలకువలను ఇప్పుడు వీటికి సరిచేయవలసివుంది. అంటే పెటుబడుల పెరుగుదలలో అని భావం.

ఆర్థిక అసమానత తొలగింపు

ఈ పెటుబడి విలువల పెరుగుదలలో దేశంలో ఆర్థిక అసమానతకు చాలా వరకు కారణంఅవుతున్నాయి. అంగువలవాటివి ఏవోపన్నులు పడరాని ఆదాయాలమైన ఆదాయాలుగా భావించడం ఇకకుదరదు. ఇటువంటివాటిపై పన్నే చాలా దేశాలుగూడా చేస్తున్నాయి ఎప్పుడో ఒకప్పుడు ఆదేశాలుగూడా ఆపాతిపద్ధతి మార్చుకొని, ఈపన్నులు విధించవలసే వుంటుంది. మనదేశంలో ఈపనిని ఎంత త్వరగా చేస్తే అంత మంచిది అయా ఆస్తులవిలువలు ఈ అభివృద్ధి కార్యక్రమ కలాపం ఫలితం పెరిగిపోతూవుంటే చూస్తూ వూరుకోవడం ఎన్నడూ పొసగదు మరి అధికం అయిన ఆదాయాలలో కొంతభాగాన్ని ప్రభుత్వం తిరిగి పంపిణీ చేయడం ఉచితము, పంపిణీ మన్నూ అనతిప్పగు.

పెటుబడి పెటడానికి అయినప్పటికీ సమకూర్చుకోవడంలో ప్రభుత్వ రంగాన్ని ప్రాతిస్వీకరణంగాన్ని గూడా వృద్ధిలో వుంచుకుని వ్యవహరించవలసి వుంటుంది. ప్రభుత్వ రంగంలో పనిజరగడానికి ప్రభుత్వ పు ఖర్చులను పొదుపు చేసుకోవలసివున్నట్లే ప్రాతిస్వీకరణంలోని వారు గూడా పనిమీగా డబ్బును కూడబెట్టుకోవాలి. ఎవ్వరికీ అవ్వకీ డబ్బును కూడబెట్టుకుని పెటుబడిని పుష్టిచేయుకోవడం సరేఅయినా, ప్రాతిస్వీకరణంఅంటకు కావలసిన పెటుబడి ఇట్టివ్యక్తి సంపదికార్జితయం వల్ల సాగిరాదు. పారిణామికంగా అభివృద్ధిచెందివున్న పాశ్చాత్య దేశాలలో గూడా సమీకగా పెటుబడిదార్లు పెటుబడికి కావలసిన అర్థనిధరయాన్ని కూడబెట్టుకోవడం ఇప్పుడు ఆచారమైపోయింది. అదేశాలలో పెటుబళ్ళకు పరిశ్రమలు కూడబెట్టుకున్న డబ్బేగాక, పారిణామిక ఆర్థిక సంస్థలు సమకూరుస్తున్న డబ్బుకూడా ఉపయోగపడుతున్నది. మనకూడా పరిశ్రమల అభివృద్ధికి అటువంటి సంస్థలమీద ఆశలు పెటుకు పనిచెయ్యాలి. ఈ పథంలో పూర్వం కొందరు దివిడెండ్లను నియమించవలసివని, అధికలాభాలపన్నును విధించవలసివని, సూచనలు చేశారు. ఇటువంటి ప్రయత్నాలు పూర్వం జరిగాయిగాని ఫలితానికి రాలేదు.

గత బడ్జెటులో దివిడెండ్లమీద పన్నును విధించాము. ఇప్పుడు ఆ మొత్తాన్ని మరికొంత పటిష్టం చెయదలచుకున్నాము.

దివిడెండ్లను కూడబెట్టే రీత్యా నియమించడం కన్నా ఇట్లా పన్నులు విధించడం మంచిది. ఇందులో పరిపాలనా సౌలభ్యం వుంది. కంపెనీలకు వాటికి వాటి విధానాలను నిర్ణయించుకుంటేట్లు చేసే విషయం కూడా వుంది.

కంపెనీల మహాలనిధులు

కంపెనీలు లాభాలు సంపాయించి, వెనక వేసుకోవాలన్న పద్ధతిలో నుండి రిజర్వునిధులు మొదలైనవాటి ఏర్పాటు పుట్టుకకు వచ్చింది. ఈ రిజర్వునిధులను రెండో ప్రణాళికలో నిశ్చితంగా పనిచేయడానికి ఉద్దేశించబడిన పద్ధతిని పరిశ్రమల అభివృద్ధికి పూనుకోవడం అన్ని విధాల ధర్మంగా కన్పిస్తుంది.

దిగుమతుల తగ్గింపు

ఇంతకుముందు స్టెర్లింగు నిల్వలు తరిగిపోవడాన్ని గురించి మాట్లాడాను నిజంగా దేశానికి అవసరమైన యంత్రాలను, పరుకుని తెప్పించుకోవడం కోసమే ఇది ఇంతఖర్చు పడినా, ఈ నిల్వలను ఇప్పుడు పొగుపుగా వాడుకోవలసిన అవసరము, పొగుపుచేసుకొని పెంచుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. అట్లా పరిస్థితి ఆందోళన కల్గించేదిగా వున్నదని అర్థం కాదు ఈ నిల్వలను జాగ్రత్త చేసుకోవాలనే ఈ మాటలు చెబుతున్నాను. ఇందుకుగాను అవసరమైన దిగుమతులను తగ్గించుకోవాలి. ఎగుమతులను అధికం చేసుకోవాలి. ఇప్పుడు నేను చెప్తున్న ప్రతిపాదనలు దిగుమతులను తగ్గించడానికి ఉద్దేశించబడినవాయి దిగుమతులను తగ్గించుకుంటే వస్తువుల పరఫరా తగుతుంది. అందువల్ల ధరలు పెరుగుతాయి భోక్త అధికమైన ధరలను చెల్లించవలసి వుంటుంది వస్తువుల దిగుమతి ధరకు, భోక్త చెల్లించడానికి సిద్ధపడుతున్న ధరకు ఎంత తేడావుందో అంత ఎక్కువగా వర్తకులు లాభాలు గడించుకుంటారు. ఈ లాభాలను అట్లా పెరగకుండా చెయ్యడానికి దిగుమతి సుంకాలను పెంచడం జరుగుతున్నది. పోతే ఇప్పుడు పన్నులను విధిస్తున్న వస్తువులన్నీ విలాస వస్తువులు. అందువల్ల సామాన్య జనానికి కల్గేనష్టం ఏమీ లేదు.

ఈ ప్రసంగాన్ని ముగిస్తూ ఈ మాటలు చెప్పదలచుకున్నాను. మనకు కావలసివున్న పెటుబడిసంపదనాన్ని పనుకూర్చుకోడానికి అన్నివిధాలా కృషి చెయ్యాలి దాపుకు అధికం కావాలి ఇది తేలిక పనికాదు. వెనకపడివున్న దేశాలు కావలసిన పెటుబడి సంపదకోసం విదేశాలమీద కొంత ఆధారపడవలసి వున్నా, మనందేశంలో ద్రవ్యోల్బణాన్ని అరికట్టుకొని, అర్థాన్ని సంధ్యితపరచుకుంటేనే గాని, బయటి వాళ్ళు ఎవ్వరూ ముందుకురారు మన ఆశలన్నీ రెండో ప్రణాళికమీద పెటుకున్నాము. దాన్ని జయప్రదం చెయ్యాలి. అంతరాతీయ పరిస్థితిలో మార్పు వచ్చింది. కాబట్టి మన ప్రణాళికను గూడా మారిస్తే బాగుంటుందని కొందరు అంటున్నారు. ఇటువంటి సూచనలను చేసే వాళ్లు పట్టే దుఃఖభాగులు. వాటికి అర్థం లేదు. తర్కానికి అని విలువ్వు. ప్రణాళిక ఇప్పుడు తొలి ఏడు సాగుతోంది. ఇందులో నిర్వహించవలసి వున్న పనులు పెద్దవి, కష్టమైనవి. అయినా ఈప్రణాళికను అమలు జరపలేమన్న భీతి ఎందుకో వాకు అర్థం కావడం లేదు. వాకు నిరాశలేదు. అదీకాక అంతర్జాతీయ పరిస్థితి గూడా ఏమంత ఘోరంగా లేదు కృతినిశ్చయబుద్ధితో ముందుకు గాని వెనక్కు అడుగు వెయ్యడం తగదని ఈ సమయంలో ఇట్టి భీకరత్వం చూపడం కన్నా అపరాధం ఇంకోటి లేదు. ఈప్రణాళిక మనకు ఒక సవాలు వంటిది. దాన్ని మనం మన అన్ని శక్తులతోను, శక్తి సంపదలతోను నిర్వహించాలి.

టోగోలాండ్‌కు కూడా స్వాతంత్ర్యం

ధర్మకర్తృత్వ సంఘంలో తీర్మానం

న్యూయార్కు, నవంబరు 30 బ్రిటిష్ టోగోలాండ్‌కు కూడా స్వాతంత్ర్య ప్రతిపత్తి ఇచ్చి, గోల్డ్ కోస్ట్‌లో భాగం కావిన్వాలంటూ విశ్వరాజ్యసమితి ధర్మకర్తృత్వ సంఘంలో భారతదేశం, కెనడా, సింహళం, ఈక్వెడార్, ఇథియోపియా, హైటి, లైబీరియా, నేపాల్ ఒకతీర్మానం ప్రవేశపెట్టాయి

బ్రిటిష్ టోగోలాండ్ బ్రిటన్ సంరక్షణలో ఉంది, గోల్డ్‌కోస్టుకు స్వాతంత్ర్యం లభించనున్నది కాబట్టి, ఆ దేశంతో పాటే బ్రిటిష్ టోగోలాండ్ కుకూడా పరిపాలించడం కన్యా పడదని ఇటీవల బ్రిటన్ ధర్మకర్తృత్వ సంఘానికి తెలియపరిచింది

అమెరికా పెట్రోల్ సహాయం

అసియాకుకూడా

వాషింగ్టన్, డిసెంబరు 1: సూయెజ్ రవాణా స్తంభించి పోయినందువల పెట్రోల్ సరఫరా దెబ్బతిన్న ప్రాంతాలన్నిటికీ, అంటే ఆసియా, ఉత్తరాఫ్రికా దేశాలకుకూడా పెట్రోల్ సరఫరా కావడంలో అమెరికా సహాయపడుతోందని అమెరికా ఉన్నత శాఖ కార్యాలయ వివరించారు.

పాడీఆరేబియా పెట్రోలిని మాత్రం బ్రిటన్ ఫ్రాన్సులకు సరఫరా చెయ్యరని అమెరికన్ అయిల్ కంపెనీ పాడీ ఆరేబియా ప్రభుత్వానికి వాగ్దానమిచ్చాయి.

టర్కీలో సైనిక సంసిద్ధత

ఇస్తాంబుల్, నవంబరు 30: తేటి పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన రక్షణ దళాలను తీసుకోడానికి టర్కీ తన సైన్యాన్ని అయత్న పరచుస్తున్నదని తెలియపరుస్తూ, అప్రమత్తానికిలోను కావద్దని ప్రజలను టర్కీ దేశరక్షణ శాఖ హెచ్చరించింది.

సూయెజ్‌లోని నౌకలను విడుదల

పోర్ట్ సోయిద్, డిసెంబరు 1: సూయెజ్ కాలువలో నిలిచిపోయిన విదేశీనౌకలను విడిపించడానికి కైరోలోని ఇటలీ, హాలండ్, అమెరికా రాయబారులు ప్రయత్నిస్తున్నారని స్వీడిష్ విదేశాంగశాఖ తెలుపుతోంది.

హంగరిపై చైనా విధానం

భారత విధానంతో సంబంధంలేదని చౌఎన్‌లై

ఢిల్లీ, డిశెంబరు 1: హంగరీ విషయంలో భారత ప్రభుత్వోద్దేశాలకూ, తమకూ సంబంధంలేదనీ, తమ ఉద్దేశాలు తమవి అనీ పూనాకు బయలుదేరుతూ చైనా ప్రధాని శ్రీ చౌఎన్‌లై అన్నారు

హంగరీపై చైనా కూడా భారత ప్రభుత్వం మాదిరిగానే అభిప్రాయపడుతోందా అన్న ప్రశ్నకు శ్రీ చౌఎన్‌లై ఇలా జవాబు చెప్పారు. "అలాంటి అవసరంలేదు. మా ఉద్దేశాలు మావే. హంగరీలో పరిస్థితి మెరుగు కావాలనే మాఅభిలాష."

పత్రికా ప్రతినిధులతో మాట్లాడడానికి శ్రీ చౌ ప్రత్యేకంగచ్చి నిన్న రాత్రి జరగవలసిన పత్రికా ప్రతినిధుల సమావేశాన్ని రద్దు చేయవలసి వచ్చినందుకు సంతాపం తెలిపారు.

సెహూలాతో నిన్నరాత్రి సంప్రదింపులు అకస్మాత్తుగానే జరిగాయనీ, శ్రీ సెహూలా రెండున్నర సంవత్సరాలుగా తెలిసినందువల్ల ఆయనతో ఏవిషయమైనా మాట్లాడగలవనీ మరో ప్రశ్నకు సమాధానం చెప్పారు.

చైనాలో నిర్బంధించిన అమెరికా పైలాములకు విడుదలచేసి అవకాశం ఉందా అని అడిగగా వారు మంచిగా ప్రవర్తిస్తే తప్పక విడిచి పెడతామన్నారు ఐతే అమెరికాలోని చైనా వారిని ఒక్కరిని కూడా విడుదల చేయలేదని కూడా విజ్ఞప్తి చేశారు.

శ్రీ సెహూలా అమెరికా వెడుతూన్నందువల్ల అమెరికా, చైనాలమధ్య సంబంధాలు సెలకొల్పే విషయమై మాట్లాడడానికి వచ్చారాలని ఒక అమెరికా ప్రతినిధి అడిగగా ప్రధాని సమాధానమిస్తూ చైనా ప్రజలు ఎప్పుడూ అమెరికా స్నేహాన్ని కోరుతున్నారన్నారు.

చియాంగ్‌కైషేక్‌కు పదవి ఏమిటి?

మార్షల్ చియాంగ్ కైషేక్‌కు ఉన్నత పదవి ఇస్తామన్న అధ్యక్షునికు సమాధానం ఏమైనా వచ్చిందాఅని అమెరికా ప్రతినిధి అడిగాడు ఇంకా నిశ్చయంగా ఏమీ తేలలేదని శ్రీ చౌ సమాధానం చెప్పారు. మామూలు పరిస్థితిలో గుబాసీలోపం చూపి, సైగాభావంలో సమాధానం చెప్పేవారు కాని ఈ ప్రశ్నకు మాత్రం దుబాసీలోపం అగకుండా ఇంగ్లీషులో వెంటనే జవాబు చెప్పారు.

ఐతే చియాంగ్‌కు ఎలాంటి పదవి ఇద్దామనుకుంటున్నారని తిరిగి ప్రశ్నించాడు దీనికి చౌఎన్‌లై సైగాభావంలో సమాధానం చెప్పాక, దుబాసీ ఆంగ్లంలోనికి తిర్చుమార్చేశాడు. ఇంకా ఏ పదవి ఈయాలో ఆయనకే తెలియదు అని దుబాసీ చెప్పాడు.

విదేశాంగశాఖకు సెహూలా వెంట నుండహాసంతో శ్రీ చౌ వచ్చారు. ఇతరమంత్రులు, దళైలామా, పంచెన్‌లామా ప్రభృతులు విడ్కోలు ఇచ్చారు. రాష్ట్రపతి విమానమెక్క రాజమాంసలో ఉదయం 9.25 గంటలకు బయలుదేరి పూనా వెళ్లారు.

ఇరాక్‌లో కమ్యూనిస్టు అల్లర్ల నివారణ

బాగ్దాద్, నవంబరు 30. ఇరాక్‌లో కమ్యూనిస్టు అల్లరు తిరుగుబాటుకు ప్రేరేపణలకు లోను కావద్దని ప్రజలు ఉత్తరఇరాక్ సైబాన్యాధికారి జనరల్ హాదీ అలీ హెచ్చరించారు.

రష్యా సరిహద్దు ఇరాక్‌కు 250 మైళ్ల లోపుంది

జేకోంలో బస్మెంలు చెయ్యాలనీ, దుకాణాలు మూసి చెయ్యాలనీ రెచ్చగొడుతున్న అల్లరి మూకలను కమ్యూనిస్టులను గురించిన సమాచారం ప్రభుత్వానికి అంద చెయ్యాలని శ్రీ హాదీ అలీ ప్రజలు విజ్ఞప్తిచేశారు.

డిల్లీ, నవంబరు 30: వస్త్రాలపై అదనపు ఎక్సైజ్ సుంకం విధింపువల్ల నూటికి రెండు వంతులవరకూ ధరలు తగ్గాయని లోక్ సభలో శ్రీ బిఎల్ అడిగిన ప్రశ్నకు వాణిజ్యశాఖామంత్రి శ్రీ కర్మార్కర్ జవాబు చెప్పారు.

క్రిస్టమస్ గడువు

1 వ పేజీ 1 కాలం తరువాయి

వైదొలగితే కాని సూయెజ్ సరఫరా చేయనకుండా ముందుగానే ఇందు కనుగుణంగా ప్రకటించడం వల్ల అమెరికా సూయెజ్ సరఫరా ఆగిపోయి సందువల్ల వైదొలగారనే అపవాదు రాకుండా బ్రిటన్ ఫ్రాన్సులు బయటపడవచ్చు. సమితి దళం పనిచేయడం ప్రారంభిస్తే ఈ నెల 12 నుంచీ బ్రిటన్ ఫ్రాన్సుల సైన్యాలు వైదొలగడం ప్రారంభిస్తాయని శ్రీ లాయిడ్ ప్రకటించ వచ్చునని "మాంచెస్టర్ గార్డియన్ పత్రిక వ్రాసింది.

బ్రిటన్ ఫ్రాన్సులతో రష్యా బేరం చేయలేదు

సూయెజ్ సరఫరా విషయమై బ్రిటన్ ఫ్రాన్సులతో రష్యా సంప్రదింపులు జరుపుతోందన్న వార్తను రష్యా వార్తా సంస్థ ఖండించింది

1957 లో 650 వేలు, 1958 లో 875 వేలు, 1959 లో పదిలక్షల టన్నులు పెట్రోలును ఫ్రాన్సు సరఫరా చేస్తానని అక్టోబర్ లో పోలియట్ ప్రభుత్వం తెలియ జేసిందని ఫ్రెంచి ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

ఈజిప్టు భూభాగంనుండి మళ్లీ జట్టును ఉపసంహరించామనీ, సోమవారం నాటికి తమ దళాలన్నీ సూయెజ్ కాలువకు 86 మైళ్ళ దూరంగా ఉంటాయని ఇజ్రాయిల్ ప్రతినిధి సమితి కార్యదర్శికి తెలిపాడు. సూయెజ్ తీరం నుంచి తమ సైన్యాలు డిశెంబరు 8 నాటికి పూర్తిగా వైదొలుతాయని కూడా ఆయన తెలిపారు.

ఫాజీతో హామర్‌షెల్డ్ సంప్రదింపులు

న్యూయార్కు, డిశం 1: సూయెజ్ కాలువ మరమ్మతుల విషయమై ఈజిప్టు విశేషాంగమంత్రి డాక్టర్ మహమ్మద్ ఫాజీతో సమితి కార్యదర్శి హామర్ షెల్డ్ సంప్రదింపులు జరిపారు.

ఫెర్దాన్‌వంతెన నిర్మాణంపై ఈజిప్టు ఒప్పందం

సూయెజ్ కాలువపై ఫెర్దాన్‌వద్ద పడిపోయిన వంతెనను పునర్నిర్మించే విషయమై కొన్ని అంతర్జాతీయ సంస్థలతో ఈజిప్టు ఒప్పందం చేసికొందని తెలుస్తోంది. దురాక్రమణదారుల దర్యమూలంగా ఈ వంతెన కూలిపోయింది. కాంట్రాక్టుదారులు ఈజిప్టు ప్రభుత్వ ఉత్తరువులకోసం చూస్తున్నారు.

ఈజిప్టులో ప్రస్తుతం 2474 సమితి దళం ఉందని ప్రకటించారు. కొన్ని ఆహార, మందు సామగ్రులతో రష్యాకు ఓడ అలెగ్జాండ్రియా చేరింది

సూయెజ్ కాలువ దక్షిణభాగంలోని సూయెజ్ హార్బరుకు ఇక కొద్ది కాలంలో ఓడలు రావడానికి అవకాశం ఉంటుందనీ, ఈనెల 12 వ వైపునుండి ఒక నౌక వస్తుందని ఈజిప్టు ఆర్థికశాఖ సహాయ కార్యదర్శి తెలిపాడు.

శ్రీ జాపర్ సలహాదారు శ్రీ అలీ సబ్రీ భారత రాయబారితో ఒక గంట సేపు మాట్లాడారు. ప్రస్తుత కష్ట పరిస్థితిలో ఇరాక్ ప్రజలు ఈజిప్టు అండను ఉండగలరని పార్లమెంటు సమావేశాన్ని ప్రారంభిస్తూ ఇరాక్ తక్షణ పరిష్కారాలు అన్నారు.

సిరియాలో సైన్యాలను రష్యా కేంద్రీకరిస్తోందని పశ్చిమ దేశాలు విష ప్రచారం చేస్తున్నాయనీ, అసలు విషయం ఏమంటే సిరియాపై దురాక్రమణను అమెరికాతో కలిసి కుట్రపన్నాలని బ్రిటన్ భావిస్తోందనీ రష్యా వార్తా సంస్థ ప్రకటించింది.

సిరియా ఆరోపణకు సమితి నిరాకరణ

సిరియా సరిహద్దులలో ఇజ్రాయిల్ సైన్యాల కేంద్రీకరణ జరుగుతోందని సిరియా చేసిన ఆరోపణను సమితి తోసి వేసింది. ఇలాంటి దర్య ఏమీ జరగడం లేదని హామర్ షెల్డ్ తెలిపాడు.

ఇరాక్ ప్రధాన మంత్రిని తొలగించాలని ప్రయత్నించినందుకు నిన్న ఇరాక్ ప్రభుత్వం ఎనిమిది మందిని అరెస్టు చేసింది. ఇదివరలో కొంతమంది మతాయకులను కూడా అరెస్టుచేశారు.

ఉత్తర ఇరాక్‌లో కొట్లాటలు

140 మంది మృతి

నికోషియా, నవంబరు 30: ఉత్తర ఇరాక్‌లో ఇటీవల నిరసన ప్రదర్శనలు పోలీసులు మధ్య సంఘర్షణలు సంభవించాయనీ, తిత్చితింగా 140 మంది మరణించారనీ కైరో రేడియో ప్రకటించింది. ఆ ప్రాంతం అంతటా సైనిక కాపలా అమలు జరిగిందిట.

ఈసంఘర్షణల తరువాత ఇరాక్ అంతటా పమ్మె జరిగిందనీ, ప్రధాని జనరల్ నూరుల్ సయీద్ను బర్తరఫ్ చెయ్యాలంటూ ఆశీకుమంది రాజు ఫైజల్‌ను క

ప్రజాసేవే రోటరీ సభ్యులు పరమార్థంగా పెట్టుకోవాలి

నవ సమాజ నిర్మాణానికి అందరి కృషి అవసరమని గవర్నర్ ఉద్బోధ

హైదరాబాదు, నవంబరు 29: "అందరికీ సమానావకాశాలు లభించే సోషలిస్టు సమాజ వ్యవస్థను నెలకొల్పడం మన ఆదర్శం. ఇదేమంత సులభమైన పనికాదు. వాస్తవానికి చాలా కష్టమైంది. అంతమాత్రాన సాధించలేని పనికాదు రోటరీక్లబ్ సభ్యులమయినా కాకపోయినా మనమందరమూ అహర్నిశలు అవిరళకృషిచేస్తే మన లక్ష్యం నెరవేరుతుంది. సిద్ధించబోయే కోరికలకు కృతజ్ఞత అనేది రూపమని నిర్వచనం చెబుతారు. ఈ నిర్వచనానికి నా కృతజ్ఞత సరిగ్గా అతక్కపోయినా మీరు ఇప్పటికంటే ఘనకార్యాలను సాధిస్తారనిమాత్రం గట్టిగా నమ్ముతున్నాను" అని హైదరాబాదు రోటరీక్లబ్బు అధ్వర్యాన ఏర్పాటయిన చర్చా సమావేశాన్ని ప్రారంభిస్తూ గవర్నరు శ్రీ చందూలాల్ మాధవలాల్ త్రివేదీ అన్నారు.

గవర్నరు ప్రసంగం ఇట్లా ఉన్నది:

"అమృతసర్ పంజాబు రోటరీక్లబ్బులలో దాదాపు ఎనిమిది సంవత్సరాల కిందట గౌరవ సభ్యుడుగా నన్ను చేర్చుకున్నారు. అందుకని చెలి నా చెల్లకపోయినా సోదర రోటరీ సభ్యులలా అని పించేవిధంగా.

ఏమైనా రోటరీక్లబ్ వ్యవహారాలలో నాకేమంతి ఎక్కువ పరిచయం లేదనే అనాలి. ఈ చర్చ సమావేశాన్ని ప్రారంభించడానికి నాకు తగినంత అర్హతలేదు. మీరు మంచివాళ్ళు కనుక, లేకపోతే గవర్నరుచేత ఈచర్చను ప్రారంభింప చేయడం సమంజసమను కుంటే మీరు నాకు ఈపని ఒప్పగించారు.

ఏమైనా నన్ను ఇందుకు ఆహ్వానించినందుకు కృతజ్ఞత చెబుతున్నాను. జాతీయంగానూ, అంతర్జాతీయంగానూ ప్రాముఖ్యంగల రోటరీక్లబ్ చర్చా సమావేశాన్ని ప్రారంభించడం అనేది చాలా గొప్పదని నేను నిజంగా అనుకుంటున్నాను.

రోటరీ క్లబ్బు ఉద్యమం

"ఇదివరకటి మీజిల్లా రోటరీక్లబ్బు గవర్నరు మీక్లబ్బునే కాక ఈఉద్యమానికి అమాంతమైన సేవచేశారు. ఆయన సమయోచిత రోటరీ పాలనాన్ని నిన్నటినుంచీ చదువుతున్నాను. రోటరీక్లబ్బు అనేది మొట్టమొదట 1905 లో ఏర్పడింది. భారతదేశంలో మొదటి రోటరీక్లబ్బు 1919 లో ఏర్పడింది. ఈఉద్యమం మొత్తం 99 దేశాలలో ఉన్నది. ఆ శ్రేణిలో భారతదేశానికి 17 వ స్థానం అనతి కాలంలోనే లభించిందని తెలిసింది."

"ప్రస్తుతం 240 రోటరీ జిల్లాలూ, 9 వేల రోటరీ క్లబ్బులూ ఉన్నాయి. సుమారు పాలుగున్నర లక్షల మంది సభ్యులున్నారు. మానవజాతికి ఆశాజ్యోతిఅయిన విశ్వరాజ్య సమితి నియమావళిని తయారుచేసే సంఘంలో అంతర్జాతీయ రోటరీ ఉద్యమం ప్రతినిధులకు పథ్యత్వం ఇచ్చారు. ఆ సందర్భంలో వారి కృషిని ప్రపంచమంతా ప్రశంసించింది. ఈ విధంగా మీకు భయమూ, సంప్రదాయమూ ఉన్నాయి. ఇవి రెండూ చాలా ముఖ్యం."

సమాజ సేవ

"మీ రోటరీ క్లబ్బు 1949 లో ఏర్పడింది. అంటే 7 సంవత్సరాల కిందన్నమాట. ఇప్పుడు మీ క్లబ్బుకు 95 మంది సభ్యులున్నారు. అరిడిజను గ్రామాలలో ముఖ్యంగా పారిశుద్ధ్యం, ఆరోగ్యం, విద్యా సౌకర్యాల అభివృద్ధికి మీ సంఘం కృషి చేసింది. నా మాదిరికాక మీ అధ్యక్షుడు ఈకృషిని చూచే అవకాశం లభించింది. ఇష్టపూర్తిగా సమాజసేవ చేయడంలో ఒక రకం హాయి ఉన్నది. ఎవరో చెయ్యమని చెపుతున్నారు కనుక, చేస్తున్నాం అన్నట్టు కాక ఎవరంతట వారు హృదయపూర్తిగా సమాజ సేవ చేయటంలో మానవతి కనిపిస్తుంది. నగరంలో కూడా మంచి పనులకు మీ క్లబ్బు సహాయం చేసింది. మీ క్లబ్బు ఇద్దరు సభ్యులు సివాల్ జైన్ యాలీ జంగ్, డాక్టరు రాంభిడారి గారను జిల్లా గవర్నర్లుగా ఎన్నికైనారు.

"ఏడు సంవత్సరాల బాలుడు బాలుడుగానే ఉంటాడు. కాని, మీ క్లబ్బు మాత్రం 7 సంవత్సరాలలో బాల్యాన్ని అధిగమించడమే కాక వయస్సు వచ్చిన మనిషిగా తయారైంది".

"మీరు చేసిన మంచి పనులకు కృతజ్ఞతచెబుతున్నాను నా దేశంలోనేకాక ఇతర దేశాలకు కృతజ్ఞత అనేదొక పరోపకారమన్ని నిర్వచనం ఒకటి ఉన్నది. ఈనిర్వచనం నా కృతజ్ఞతకు ఖచ్చితంగా అతిక్కిపోయినా ఇంకా ఘన కార్యాలను మీరు సాధిస్తారని నాకటి నమ్మకం.

మంచి ఆదర్శాలు

"రోటరీ ఉద్యమం అదిర్శాలు చాలా మంచివి. "స్వార్థాన్ని అధిగమించిన సేవ", "ఎక్కువ సేవ చేసినవాడికి ఎక్కువ మేలు జరుగుతుంది" అనే ఆదర్శాలకంటే గొప్ప ఆదర్శాలకే మేమంటాయి?"

"ఇతరులను దృష్టిలో పెట్టుకు వ్యవహరించడమే సేవాధర్మానికి ప్రతిపదిక. ఇతరులకు సహాయపడగలగడమే సమాజ సేవకు ముఖ్యం. అంతర్జాతీయ సౌహార్దత్వం, శాంతి, సభ్యుల వృత్తిపరమైన అభివృద్ధివంటి ఇరవై ఆదర్శాలకంటే పైన వివరించిన రెండుసిద్ధాంతాలూ నన్ను చాలా ఆకర్షించినయి శాంతిఅనేది చాలా ముఖ్యమైంది. ఎందుచేతనంటే ఈప్రపంచం అనేది చాలా కష్టభరితమైనది. ప్రపంచం విలయం, నాగరికత అనేదాని అంతు ముంచుకువచ్చినట్టు దాదాపు మూడు వారాల క్రిందట ప్రపంచయుద్ధంవంటిది వచ్చేప్రమాదం మనకు కనిపించింది. ఐక్యరాజ్యసమితి ప్రపంచప్రజల అభిప్రాయం మనలను ఆగండంనుండి తప్పించినయి. అయితే ప్రమాదం పూర్తిగా తప్పిపోలేదు— ఇంకా చాలాచిక్కులు కనిపిస్తున్నాయి. శాంతికి, సద్భావం ఎక్కువకావడానికి ప్రపంచదేశాలమధ్య సౌమనస్యం పెంపొందడానికి ప్రపంచంలోని రోటరీ క్లబ్బులన్నీ అవిరళ కృషి చేసి ఉంటయ్యనుకుంటాను. ఇంతపెద్ద ప్రపంచ సమస్యలతో పోల్చితే రోటరీక్లబ్బు అనేది చాలాచిన్నదిగానే కనిపించవచ్చు. అయితే రోటరీక్లబ్బు అనేది బలిష్ఠమైనశక్తి.

"పరస్పరానుమానాలూ, నిత్యసందేహాలూ, తీరని భయాందోళనలు, తెగని తగాదాలూ, మళ్ళీమళ్ళీరచ్చే క్లిష్ట సమస్యలతో సతమతమవుతున్న ఈ పరమావధి ప్రపంచంలో మంచిదయినది ప్రతిదీ కూడా శాంతికి దోహదమిస్తుంది."

కావలసింది శాంతి

"ప్రపంచానికి, ముఖ్యంగా మనదేశంవంటి ఇంకా చాలా అభివృద్ధి చెందవలసిన దేశాలకు శాంతి అత్యవసరం శాంతిఅనేది ఉంటే మనదేశంలో నిప్రజలందరి పంట్లే మానికి అత్యవసరమైన సందర్భ ప్రణాళికలను ఒక దాని తరువాత ఒకటి మనం అమలు జరుపుకునే అవకాశం ఉంటుంది."

"చాలా దూరప్రయాణం మీద భయలు దేరాము. మన దేశంలో ప్రజలందరి జీవన సితిగతులనూ బాగు చేసే వారి జీవితాలను ఇప్పటికంటే సుఖమయం చేయడం ఈ ప్రయాణానికి లక్ష్యం. మొదటి సందర్భ ప్రణాళిక విజయవంతి మైనందువల్ల మనకు ఆత్మస్థైర్యం, విశ్వాసం, ఉత్సాహం పెరిగినయి. అంతేకాక మొదటి ప్రణాళిక ఫలితంగా ప్రజలలో అభ్యున్నతి పిపాస, ముఖ్యంగా శిశుబాల అరపడి అటూ స్థబ్దిగాపడి ఉంటూ వచ్చిన గ్రామాలలో అభివృద్ధి తృష్ణ ఎక్కువైంది."

సమాజ వికాస కృషి

"దేశంలో ముఖ్యంగా సమాజ వికాస కార్యక్రమాలు అమలు జరుగుతున్న ప్రాంతాలలో కొంత సౌమ్యం కనిపిస్తోంది. శ్రేయోరాజ్యం మన ఆశయం. దేశంలోని ప్రజలందరూ తమ శక్తి సామర్థ్యాలను పూర్తిగా అభివృద్ధి చేసుకునే అవకాశాలు లభించగల సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పడం మన ఆదర్శం ఇదే ఏమంతి సులభమైన పనికాదు. దీనికి చాలా కష్టమైంది. అయితే అసాధ్యమైందేమీ కాదు. అది, సరిపోలాలంటే రోటరీక్లబ్బు సభ్యులయినా కాకపోయినా మన మందరమూ అహర్నిశలు అవిరళకృషి చేయడం అవసరం. సమైక్యంగా క్రమశిక్షణతో సేవాదృష్టితో మనమందరం పని చెయ్యాలి"

రోటరీ సభ్యుల కర్తవ్యం

"పరభారతి నిర్మాణ మహాకృషిలో రోటరీక్లబ్బు సభ్యులు ఏమి చెయ్యగలరూ? రోటరీక్లబ్బు చాలా కృషి చేయగలదు. ఇప్పుడు కొంతవరకూ చేస్తున్నది కూడా - అయితే మొత్తం సభ్యులందరూ సమాజ సేవా కార్యక్రమాలతో పాల్గొనటం లేదు కనుక ఇంకా ఎక్కువ మంది సభ్యులు ఈ పనులు చేయవచ్చు. పోనీ పొరుగు గ్రామాలకు వెళ్లలేకపోతే నగరంలో సేవా సమాజసేవ చేయవచ్చు. ఇంకా యెక్కువమందిని సభ్యులుగా చేర్చుకోవచ్చు. కేవలం ఎక్కువమంది సభ్యులను సమకూర్చుకోవాలనే దృష్టితో కాక ఇంకా ఎక్కువ పని చేయగలవారిని సమకూర్చుకోవాలనే దృష్టితో సభ్యత్వాన్ని ఎక్కువ చెయ్యాలని విజ్ఞప్తి చేస్తున్నాను."

"మేము ఇక్కడికి వచ్చి ఇంకా పరిగా నెలకూడా కాలేదు. ఇక్కడి ప్రజాహితి సంస్థలు హైదరాబాదు, సికింద్రాబాదు జంట నగరాలలో నే కాక గ్రామీణ ప్రాంతాలలో కూడా ప్రజాసేవ చేస్తున్నవని తెలుసుకుని చాలా సంతోషించాలి. ఒకరు చేసిన పనే మరొకరు చేసే ప్రమాదాన్ని తప్పించడానికి కాక మన వస్తుసంపదను-మనుషులే కావివ్వండి-లేదా డబ్బే కావివ్వండి - లేదా రెండూ పద్దెనియోగనియ్యేట్లు చూడడానికే కాక చేసే పనులల్లో నీరైనంతి యెక్కువ ప్రయోజనం కలగడానికి కూడా ప్రజాసేవచేసే సంస్థల కార్యకలాపాలన్నింటినీ సమన్వయము చేయటనేవ అవసరాన్ని అంగ్లేకూడా గ్రహించాము. మన పాధన సంపత్తి పరిమితం. ఇక్కడి కూడా పరిస్థితి అట్లాగే ఉన్నదో లేదో తెలియదు. అట్లాకాక ప్రజాసేవ చెయ్యడానికి మీకు పుష్కలంగా సాధన సంపత్తి ఉంటే నేను ఆశ్చర్యపడవలసి వస్తుంది"

"ప్రజా సేవా సంస్థల కృషిని సమన్వయంచేసి కృషిని ప్రారంభించాలని నాకూ, నా భార్యకూ ఉన్నది. కాని, రోటరీక్లబ్బు, లేక దాని శాఖలలో యేదైనా ఒకటో ఈ పని ప్రారంభించడం మంచిది. అట్లాయితే మా పని తప్పుతుందనికాదు. సంస్థలే ప్రారంభించి కృషికి ఉపక్రమించడంవల్ల ప్రజలలో ఎక్కువ ఉత్సాహం కలుగుతుంది. క్రమ పద్ధతిలో పని చేసేప్పుడు ఎంతపని చేశాం అని కాక ఎలా పని చేశామన్నదే ప్రధానం."

మంచి కార్యక్రమాలు రూపొందించాలి

"ఇప్పటినుంచీ మీరు పనిని ప్రారంభిస్తారు. దర్పలు జరుపుతారు. ఇదివరకు కంటే ఇంకాబాగా పనిచేయడానికి తోడ్పడే ఉదాత్తమైన ధోరణిలో దర్పలు జరుపుతారనీ, తదనుగుణంగా ఆచరణయోగ్యమైన కార్యక్రమాలను రూపొందించుకుంటారనీ ఆశిస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం చేయవలసిన పని బహుముఖమైంది. శాంతి భద్రతల పరిరక్షణకే ప్రభుత్వ వ్యాప్తి పరిమితం కాలేదు"

"పౌరులకు అన్ని విధాలా తోడ్పడే తలిదండ్రులలాగా ప్రభుత్వం వ్యవహరిస్తుంది. అయితే ప్రజల పూర్వపు సహకారం, వ్యాపకం కృషికే మాత్రం ప్రభుత్వం అడ్డంకాదు. డబ్బు పుష్కలంగా ఉన్న ప్రభుత్వమే అయినా ప్రజల సహకారం లేకుండా తనే పనులన్నీ చేయడం న్యాయంకాదు. మనది లేదప్రభుత్వం. సేవా దృక్పథం గల వారి సహకారం లేకుండా మన ప్రభుత్వమే ప్రజాసౌకర్యాలన్నీ సమకూర్చలేదు."

"వివిధ వృత్తులలో ప్రవీణులైనవారు మీ సంస్థలో సభ్యులుగా ఉంటారు. అందువల్ల సమాజసేవ విషయంలో మీపై ఎక్కువ బాధ్యత ఉంటుంది. పరిపూర్తిగా అనేది దేవతత్వానికి సంబంధించినది. మన మందరం మానవులం. మానవులు తమ లక్ష్యాన్ని తెలుసుకుని తిప్పి పోతూండడం కద్దు చాలా రాష్ట్రాలలో చాలా రోటరీక్లబ్బులను నేను చూచాను. పట్టి మాటలు చెప్పే, సిద్ధాంతాలను పలించే ఇతర సంస్థలవంటివి కావు రోటరీక్లబ్బులు. తమ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టడానికే రోటరీక్లబ్బు సభ్యులలో చాలామంది వ్యక్తిగతంగానూ ఉమ్మడిగానూ ప్రయత్నిస్తున్నారు."

"కేవలం సిద్ధాంతరీత్యా నే కాక ఆచరణలో కూడా మీ సంస్థ దినదినాభివృద్ధి చెందుగాక!"

హైదరాబాదు, డిసెం 1: ఆంధ్రప్రదేశ్ పరిశ్రమలశాఖ సహాయ సంస్థ అధ్యక్షుడు శ్రీ టిక్కిన వెంకటరత్నం గౌరవార్థం శ్రీ కంఠరాజుపన్నిచ్చి విందు చేశారు.

ఢిల్లీలోని జాతీయ భౌతికశాస్త్ర పరిశోధనాలయంలో సూక్ష్మజీవ దర్శనయంత్రాలలో—లూపాలక్లు—ఈ యంత్రాలను భారతి జీవంలో పేరియాడు చేస్తున్నారు.

శ్రీ గోపాలరెడ్డి ప్రమాణ స్వీకారం—గవర్నరు సమక్షంలో ప్రమాణ పత్రంపై సంతకం చేస్తున్నారు. (హోబాగ్రాఫ్ స్టూడియో.)

ప్రమాణ స్వీకారం చేయడానికి వచ్చిన శ్రీ గోపాలరెడ్డితో, రాజధానం పద్దు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి (హోబాగ్రాఫ్ స్టూడియో.)

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు అభ్యర్థులు

ఏలూరులో ప్రదేశ్ కాంగ్రెస్ ప్రతినిధి విచారణ

ఏలూరు, నవం 29: పార్లమెంటు ఎన్నికలలో పశ్చిమ గోదావరిజిల్లా నియోజక వర్గాలనుంచి పోటీ చేయనున్న అభ్యర్థుల నిరయం సందర్భంలో ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు ప్రదేశ్ కాంగ్రెసు నియమించిన ప్రతినిధి శ్రీ డి. రామబ్రహ్మం నేడు ఇక్కడికి వచ్చారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మూలే వెంకటనారాయణ తదితరులు స్వాగతం చెప్పారు

ఈ జిల్లాలో ఏలూరు పార్లమెంటు నియోజకవర్గంనుంచి కాంగ్రెసు అభ్యర్థిత్వానికి ఈ క్రిందివారు ప్రదేశ్ కాంగ్రెసును అభ్యర్థించారు

1 శ్రీయుతులు వీరమాద నేని వెంకటనారాయణ, 2. మూగంటి భాపినీడు, 3 మూగంటి సీతారామదాసు, 4. పిడిపట్ల గంగరాజు, 5. గడా రఘునాయకులు, 6. ప్రతివాద భయంకరంగా చార్యులు, 7. కవదన వెంకట్రామ సూర్యప్రకాశరావు, 8 డాక్టరు గిరిరాల రాజశేఖరరావు, 9. శ్రీమతి మోతే వేదకుమారి, 10. శ్రీమతి అయ్యగారి సీతావిజయలక్ష్మమ్మ 11. పండ్రంగి రాజేశ్వరరావు.

నరసాపురం నియోజకవర్గానికి, ఈ క్రిందివారు అభ్యర్థిత్వం కోరతూ విన్నపములు పంపారు. (1) శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి, (2) శ్రీ మన్నెబుల్లి తిరుపతిరాయుడు, (3) శ్రీ చేతిరెడ్డి గోవిందరెడ్డి, (4) శ్రీ మన్నే వెంకటనారాయణ, (5) శ్రీ భూపతిరాజు భాపిరాజు, (6) శ్రీమతి గాదిరాజు భారతీదేవి (శ్రీ కే. దండు నారాయణరాజు కూతురు) (7) శ్రీ దాట్ల బలరామరాజు, (8) శ్రీ దళిగ సుబ్బయ్య

శ్రీ రామబ్రహ్మంగారు తమ విచారణలో పైన చెప్పిన నాలుగు విషయమై మాత్రమే హామీ సేకరణ చేస్తున్నారు. నేటి మధ్యాహ్నం జిల్లా కాంగ్రెసు భవనంలో, పై అభ్యర్థులందరి తరపున, అనేకమంది తమ తమ అభిప్రాయాలను శ్రీ రామబ్రహ్మంకు వివరించారు.

జిల్లాకాంగ్రెసు సూచన

జిల్లాకాంగ్రెసు కార్యవర్గం శ్రీ అల్లూరి భాపినీడు అధ్యక్షతన సమావేశమై పార్లమెంటు నియోజకవర్గాలకు ఈ క్రిందివారి పేర్లను సూచిస్తూ తీర్మానించారు

ఏలూరు నియోజకవర్గం:— 1. శ్రీ గడా రఘునాయకులు 2 శ్రీ కె. వి ఆర్ ఎస్ ప్రకాశరావు 3 శ్రీమతి మోతే వేదకుమారి 4. శ్రీ మూగంటి భాపినీడు 5. శ్రీ వీరమాద నేని వెంకటనారాయణ.

నరసాపురం నియోజక వర్గం:— 1. శ్రీ మన్నెబుల తిరుపతిరాయుడు 2 శ్రీ ముదిగంటి జగన్నాథశాస్త్రి 3. శ్రీ దాట బలరామరాజు.

డిసెంబరు 1 వ తేదీ ఉదయం కొవ్వూరు, మధ్యాహ్నం తణుకు, 2 వ తేదీ ఉదయం నరసాపురం, పాయంకాలం తాడేపల్లిగూడెంలలో పర్యటించి, స్థానికుల అభిప్రాయాలను కూడా శ్రీ రామబ్రహ్మం తెలుసుకుంటారు (స్వ వి)

నెల్లూరులో విచారణ

నెల్లూరు, నవంబరు 30. ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధి శ్రీ పి పార్థసారథి ఈ నెల 27 నుంచి 30 వ తేదీ వరకూ ఈ జిల్లాలో పర్యటించి పార్లమెంటు నియోజక వర్గానికి నిరయించదగు కాంగ్రెసు అభ్యర్థుల విషయమై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. పర్యటనలో నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్ హనుమంతరావు పాల్గొన్నారు. శ్రీ టక్కిళ్ళ నరసారెడ్డిని కాంగ్రెసు అభ్యర్థిగా నిరయించవలసిందిగా ఎక్కువమంది శ్రీ పార్థసారథికి చెప్పారని తెలిసింది. హరిజన అభ్యర్థిగా నెల్లూరు నుంచి నిర్ణయించవలసిందిగా కోరారట.

గుంతకల్లు తెలుగు భాషా సమితి

ఆంధ్ర, సాంస్కృతిక సభలు

గుంతకల్లు, నవంబరు 29 తెలుగు భాషాసమితి ఆధ్వర్యాన ఈ నెల 24 వ తేదీన ఆంధ్ర సాంస్కృతిక సభలు జరిగినవి. శ్రీ గాదిరాజు వెంకటరమణయ్య అధ్యక్షత వహించారు. సభికులకు శ్రీ వెంకటరావు స్వాగతం చెప్పారు. శ్రీ కోవులపల్లి కృష్ణశాస్త్రి పద్యగానం చేశారు. శ్రీ శ్రీ నివాసాచార్యులు సమర్పించారు. శ్రీ కృష్ణశాస్త్రి డాక్టరు కె. రాఘవేంద్రరావు సన్మానించారు. శ్రీ కృష్ణశాస్త్రి కవితా ప్రతిభను శ్రీ గాదిరాజు వెంకటరమణయ్య ప్రస్తుతించారు. ప్రాచీనాంధ్ర కవుల కవితాప్రతిభను శ్రీ కృష్ణశాస్త్రి వివరించారు. శ్రీ పసుర్తి చంద్రధరరావు వందనసమర్పణ చేశారు. రెల్వే ఇన్ స్టిట్యూట్ కళా సమితి ఆధ్వర్యాన కళళోసం అనే నాటిక ప్రదర్శన జరిగింది.

ఈ జిల్లాలో పర్యటించి పార్లమెంటు నియోజక వర్గానికి నిరయించదగు కాంగ్రెసు అభ్యర్థుల విషయమై ప్రజాభిప్రాయం తెలుసుకున్నారు. పర్యటనలో నెల్లూరుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎమ్ హనుమంతరావు పాల్గొన్నారు. శ్రీ టక్కిళ్ళ నరసారెడ్డిని కాంగ్రెసు అభ్యర్థిగా నిరయించవలసిందిగా ఎక్కువమంది శ్రీ పార్థసారథికి చెప్పారని తెలిసింది. హరిజన అభ్యర్థిగా నెల్లూరు నుంచి నిర్ణయించవలసిందిగా కోరారట.

ఆంధ్ర దక్షిణ సరిహద్దు రక్షణ

నాయకులందరు శ్రద్ధ తీసుకోవాలని విజ్ఞప్తి

తిరుత్తణి, డిసెంబరు 1: చిత్తూరు జిల్లా ఆంధ్ర దక్షిణ సరిహద్దు రక్షణ విషయంలో సహాయపడవలసిందిగా పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు రాష్ట్రజిల్లా కాంగ్రెసు పదాధికారులకు తిరుత్తణి పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ పసల గోపాలరెడ్డి అధ్యక్షతన సమావేశం కోరింది. శ్రీ పసల గోపాలరెడ్డి అధ్యక్షతన వహించారు.

ఆంధ్ర సుదరాసు శాస్త్రుల పరిహద్దు వివాదాల పరిష్కారానికి కేంద్రప్రభుత్వ న్యాయవ్యవహారాల మంత్రి శ్రీ పటాస్కర్ ఏర్పాటు చేయనున్న సమాలోచనలు ఆంధ్ర ప్రభుత్వం దృష్టికి తీసుకురావలసిన సమస్యలను చర్చించారు సంప్రదింపుల సందర్భంలో చేయవలసిన ఏర్పాట్లను శ్రీ సి. వి. సుందర వరదులు నాయుశర్మా ఉపసంఘాన్ని నియమించారు.

సరిహద్దు సంఘం తరపున శ్రీయుతులు పసల గోపాలరెడ్డి, సి. వి. సుందర వరదులు, సి చిరంజీవులు నాయుడు, బూమారు రామానుజాలు రెడ్డి, ఆర్. నరసప్పనాయుడు, వి. దొరస్వామి పెట్టి ఎమ్ వేణుగోపాలనాయుడు మొదలైనవారు యీ వారంలో ఆంధ్రప్రదేశం పద్దసు రాయబారం వెళ్లి అవసరమైన ఏర్పాట్లు చెయ్యాలని నిర్ణయించారు.

కామినియా హెయిర్ ఆయిల్

"సమృద్ధిగా జుట్టు పెరుగుటకు దోహదం చేస్తుంది సున్నితమైన సువాసన గలది!"

అని చెప్పుచున్నది: భరతనాట్య ఆదర్శమూర్తి వైజయంతిమాల

కామినియా హెయిర్ ఆయిల్ సమృద్ధిగా జుట్టును పెంచుతుంది; చుండును పోగొట్టి, ఉంగరాల జుట్టును ప్రకాశించేటట్టు చేస్తుంది.

ఆంధ్రరాష్ట్రమునకు సోల్ ఏజెంట్లు: మెసర్స్. విజయ ఏజెన్సీస్, పోస్టు బాక్సు నెం. 109,—విజయవాడ-1.

నోటికి రుచికరమైనది.

BT బి.టి. వనస్పతి, "ఏ" విటమిను కలిగియుండునట్లు శ్రేష్టమగు స్వచ్ఛమైన శాకా సంబంధమగు నూనెల నుండి తయారు కావింపబడినది. చేతితో తాకబడక సీలుకావింపబడిన డబ్బాలలో అందజేయబడును కాబట్టి ఎట్టి చెడుపు, కలితీ ఉండదు.

వంటలకు వాడడం ప్రారంభించండి

Printed and Published for Nageswara Rao Estates (private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty St, Madras-1. Editor: S. Sambhu Prasad

బాగా అదా! ఒకే ఒకసారి తోముకుంటే

కాల్గేట్ డెంటల్ క్రీమ్

85% వంతుల వరకు దంతక్షయం దుర్గంధం కలిగించే క్రిములను తొలిగిస్తుంది

కాల్గేట్‌కు నిదర్శనమున్నది! ఒకే ఒక సారి తోముకుంటే దుర్గంధాన్ని క్షణం ఆపుతుంది.

ప్రతి రోజూ ఉదయం మొదటిసారిగా కాల్గేట్‌తో పళ్లు తోముకున్నప్పుడే దుర్గంధానికి కారణమైన క్రిములలో నూటికి 85 వంతులను తొలగిస్తుంది. నోటిలో పుట్టే దుర్గంధాన్ని కాల్గేట్ తక్షణమే ఆపుతుందని పదింట ఏడింట విషయంలో బుజువైంది.

కాల్గేట్ కునిదర్శనమున్నది! ఒకే ఒక సారి కాల్గేట్ తోముకుంటే దంతక్షయానికి కారణమైన క్రిములను 85% వంతులు తొలిగిస్తుంది

కాల్గేట్ తోముకున్నప్పుడల్లా దంతక్షయానికి కారణమైన క్రిములలో నూరింట 85 వంతులను తొలిగిస్తుంది! తుజించగానే కాల్గేట్ తోముకోవడంవల్ల దంతక్షయాన్ని ఎక్కువగా నిరోధించిందని పరిశోధనలలో బుజువైంది.

కాల్గేట్‌కు నిదర్శనమున్నది! రుచికి దేశంలో మన్ననపొందింది!

కాల్గేట్ కమ్మనిసువాసననే ఇండియామొత్తంలో స్త్రీ, పురుషులు, బాలబాలికలు కోరుకుంటారు. దేశంలో జరిగిన పరిశోధనలలో సువాసనకు కాల్గేట్‌నే ఎంచుకుంటారని తేలింది.

కాల్గేట్ ఒక్కటే ఈమూడింటినీ చేస్తుంది: పండ్లను పరిశుభ్రం చేస్తూనే దుర్గంధాన్ని నివారించి, దంతక్షయాన్ని నిరోధిస్తుంది!

ఇండియాలో విశేషంగా అమ్మకమౌతున్నటూత్ పేస్టు ఎకానమీ సైజు కొనండి — ఆదా చేసుకోండి